ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 18 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## యమహా నయా స్కూటర్.. గరిష్ఠ ధర రూ.1.02 లక్షలు

**చెన్నై, ఆగస్టు 16:** యమహా దేశీయ మార్కెట్లోకి హైబ్రిడ్ స్కూటర్‌ను పరిచయం చేసింది. 125 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఐదు రకాల్లో లభించనున్నది. ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్, రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌లు అడ్వాన్స్ స్మార్ట్ ఫీచర్స్, ట్కస్టైలిష్ లుక్‌తో తయారు చేసింది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.79,340 నుంచి రూ.1,02,790 ధరల్లో లభించనున్నాయి. స్మార్ట్ మోటర్ జనరేటర్ టెక్నాలజీ, సైలెంట్ స్టార్ట్ అండ్ స్టాప్ సిస్టమ్, నావిగేషన్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



# వచ్చే నెలాఖరులో స్థానికం!


## 23న పీఏసీ సమావేశం... సీనియర్ నేతల అభిప్రాయాల సేకరణ

- ఆ తరువాతే ఎన్నికలపై నిర్ణయం
- సెప్టెంబరు ఆఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలున్నందున అప్పటివరకూ సమయం తీసుకోవాలని పార్టీ నేతలు కొందరు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తాజా సమాచారం.
- మరోవైపు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పట్టు
- రిజర్వేషన్లకు కేంద్రం నుంచి స్పందన రాకపోవడంతో ఏం చేయాలనేదానిపైనా సమావేశంలో చర్చ
- పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు

సూర్య హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే నెలాఖరులో నిర్వహించాలనే దిశగా అధికార పార్టీలో చర్చలు సాగుతున్నాయి. సెప్టెంబరు ఆఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలున్నందున అప్పటివరకూ సమయం తీసుకోవాలని పార్టీ నేతలు కొందరు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తాజా సమాచారం. మరోవైపు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 23న రాష్ట్ర కాంగ్రెస్ 'రాజకీయ వ్యవహారాల కమిటీ' (పీఏసీ) సమావేశం ఏర్పాటు చేయాలని పీసీసీకి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అందులో సీనియర్ నేతల అభిప్రాయాలు తీసుకుని, అత్యధికుల సూచనల మేరకు ఎన్నికలపై తుది నిర్ణయం ప్రకటించాలని నిర్ణయించారు. ఆదివారం మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వీహెచ్‌లు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు. కొందరు మంత్రులు వెంటనే ఎన్నికలు పెట్టాలని కోరుతున్న విషయం వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్ల కోసమే కులగణన సర్వే చేసి... అసెంబ్లీలో బిల్లు ఆమోదించి రాష్ట్రపతికి పంపినందువల్ల దానికి కట్టుబడి ఉన్నామనే సందేశాన్ని ప్రజలకు పంపాల్సి ఉంటుందని ముగ్గురు నేతలు సీఎంకు చెప్పినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లకు కేంద్రం నుంచి స్పందన రాకపోవడంతో ఏం - మిగతా2లో

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్..



- ఎన్డీయే తరపున బరిలోకి
- తమిళనాడు ఓబీసీ నేతను ఎంపిక చేసిన బీజేపీ
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం.. గవర్నర్‌గా విశేష అనుభవం
- ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సీపీ బాధ్యతలు



## భాజపాను అఫిడవిట్ అడగలేదేం!


- దేశం ఎక్కడ ఓట్ల చోరీ జరిగినా అడ్డుకుంటాం
- అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగింది
- ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదు
- బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదు
- ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



## ఫ్యూచర్ సిటీ టు అమరావతి..

- 8 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సర్కారు నిర్ణయం
- బందరు ఓడరేవుతో నాలుగో నగరి అనుసంధానం
- దీంతో జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య రవాణా సులువు
- కేంద్రం అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన
- వచ్చే వెయ్యేళ్ల అవసరాలు తీర్చేలా భవిష్యత్తు నగరి అభివృద్ధి

## బీజేపీ పల్లె బాట



- స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో కమల దళం
- 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో రాంచందర్‌రావు పర్యటన

సూర్య హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించాలని బీజేపీ నిర్ణయించింది. ఇందులో భాగంగా రైతు, యువత, మహిళా సంఘాలతో భేటీలు నిర్వహించడం, స్థానిక సమస్యలను పరిష్కరించాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం వంటి కార్యక్రమాలను చేపట్టనుంది. మండల, జిల్లా స్థాయిలో రెండు దశల్లో ర్యాలీలు నిర్వహించనుంది. - మిగతా2లో



## జీఎస్టీ సంస్కరణలకు సహకరించండి

- రాష్ట్రాలకు ప్రధాని మోదీ పిలుపు
- ఢిల్లీలో రూ.11వేల కోట్ల హైవే ప్రాజెక్టుల ప్రారంభం
- చిన్న, భారీ వ్యాపారులకూ మేలు చేస్తుంది
- జీఎస్టీ చట్టాన్ని మరింత సరళీకరించాలి
- పన్ను రేట్లను సవరించాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది
- "సంస్కరణలు సుపరిపాలన పురోగతిని సూచిస్తాయి.

# వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం



- 24 గంటల తర్వాత వాయుగుండంగా మారే అవకాశం
- 19న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో తీరం దాటే అవకాశం
- రానున్న రెండు రోజులు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్
- రాష్ట్రంలో సాధారణం కంటే 15 శాతం అధికంగా వర్షాలు

సూర్య హైదరాబాద్

పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆదివారం ఉదయం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో అల్పపీడనం ఏర్పడింది. సోమవారం ఉదయానికల్లా ఇది వాయవ్య దిశలో కదిలి మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల సమీపంలో ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం నాటికి తీరాన్ని దాటే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టం నుంచి 9.6 కిలోమీటర్ల ఎత్తువరకు విస్తరించి ఉంది. అల్పపీడనం, వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఉత్తర ప్రాంత జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది. ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. - మిగతా2లో

# ఫ్యూచర్ సిటీ టు అమరావతి..

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న నాలుగో నగరి.. ఫ్యూచర్ సిటీతో రాష్ట్రాభివృద్ధి మరో దశకు చేరనుందని పరిశీలకులు అంటున్నారు. భవిష్యత్తు నగరాన్ని వచ్చే వెయ్యేళ్ల అవసరాలను తీర్చేలా, ఒక నమూనాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్న సర్కారు.. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ, ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి మధ్య ఎనిమిది లైన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. ఈ రహదారి నిర్మాణం తర్వాత హైదరాబాద్%–%విజయవాడ మధ్య దూరం 70 కిలో మీటర్ల మేర తగ్గుతుందని చెపుతున్నారు.



**మూడు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్ఠాత్మక రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), రీజనల్ రింగ్ రైల్, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఈ ప్రాజెక్టులను ఓడరేవుతో అనుసంధానిస్తే జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య రవాణాతో పాటు బహుళ జాతి సంస్థలు, పెట్టుబడిదారులను ఆకర్షించడం సులువవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీని ఏపీలోని మచిలీపట్నంలో బందరు పోర్టుకు అనుసంధానించాలని అధికారులు నిర్ణయించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతిపాదనలను కేంద్రానికి సమర్పించింది. దీనికి త్వరలోనే అనుమతి మంజూరు అవుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్ఆర్ఆర్ వెంట రెండు డ్రై పోర్టులు..**

ఆర్ఆర్ఆర్, రీజనల్ రింగ్ రైల్ ప్రాజెక్టులకు కూడా అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. రీజనల్ రింగ్ రైల్‌ను బందరు పోర్టు లేదా ఇతర ఓడరేవుతో అనుసంధానించే ప్రత్యామ్నాయ మార్గాలపై కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో పాటు ట్రిపుల్‌ఆర్ వెంట రెండు డ్రై పోర్ట్‌లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మెదక్, చౌటుప్పల్ లేదా ఖమ్మం వద్ద వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**తెలంగాణ రైజింగ్..**

రాష్ట్రాన్ని కోర్ అర్బన్ (ఓఆర్ఆర్ లోపల), సెమీ అర్బన్ (ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య), గ్రామీణ (ఆర్ఆర్ఆర్, తెలంగాణలోని మిగిలిన ప్రాంతాల మధ్య) ప్రాంతం.. అని మూడు భాగాలుగా విభజించిన సర్కారు.. వీటిని సేవా, పారిశ్రామిక, వ్యవసాయ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది.

2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు తెలంగాణ రైజింగ్%–%2047 విజన్ పాలసీ డాక్యుమెంట్‌ను రూపొందించనుంది. దీనిని వచ్చే డిసెంబర్ 9న ముదుుదల చేయనుందని తెలుస్తోంది. ఆ రోజు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం కావడం గమనార్హం.

# ఆందోళనకరంగా ఆత్మహత్యలు

హైదరాబాద్: దేశంలో ఆందోళనకర స్థాయిలో ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. అత్యధికంగా ఆత్మహత్యలు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉండటం గమనార్హం. దేశంలో 2018 నుంచి 2022 వరకు నమోదైన ఆత్మహత్యల వివరాలను నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) వెల్లడించింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో 2018లో 7,845 మంది ఆత్మహత్యలు చేసుకోగా, 2019లో 7,675, 2020లో 8,058, 2021లో ఏకంగా 10,171 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2022లో ఆ సంఖ్య 9,980గా నమోదైంది. ఐదేళ్లలో 43,729 మంది ఆత్మహత్యలు చేసుకోగా ఏటా సగటున 8,746 మంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. వీరిలో ఆర్థిక, కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో క్షణికావేశంలో ప్రాణాలు తీసుకున్న విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానమిచ్చింది. దక్షిణాది రాష్ట్రాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని తొలి ఐదు రాష్ట్రాల జాబితాలో తెలంగాణతో పాటు కేరళ, తమిళనాడు కూడా ఉండడం గమనార్హం. కాగా 2023 నుంచి 2025 వరకు జరిగిన ఆత్మహత్యల వివరాలను ఎన్‌సీఆర్‌బీ వెల్లడించలేదు.

దేశంలో ఐదేళ్లలో 7.62 లక్షల ఆత్మహత్యలు ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం 2018లో దేశవ్యాప్తంగా 1,34,516 ఆత్మహత్యలు (రేటు 10.2) నమోదు కాగా, 2022లో ఆ సంఖ్య 1,70,924 (రేటు 12.4)గా నమోదైంది. ఆందోళనకర స్థాయిలో ఈ ఐదేళ్లలో మొత్తం 7,61,648 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంటే దేశంలో లక్ష జనాభాకు సగటున 11.26 రేటుతో ఆత్మహత్యలు నమోదయ్యాయన్న మాట.



లక్ష జనాభాను పరిగణనలోకి తీసుకొని లెక్కలేస్తే సిక్కిం రాష్ట్రంలో అత్యధికంగా ఐదేళ్లలో సగటున 37.5 రేటు నమోదైంది. 26.42 రేటుతో ఛత్తీస్‌గఢ్ తర్వాతి స్థానంలో ఉంది. మూడో స్థానంలో కేరళ (25.44)ఉండగా, నాలుగో స్థానంలో (23.3) తెలంగాణ, ఐదో స్థానంలో తమిళనాడు (21.8) ఉన్నాయి.

**నిరుద్యోగం, కుటుంబ సమస్యలూ కారణం..**

నిరుద్యోగం, కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిడి ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా గుర్తించగా.. పంటలు సరిగా పండక పోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు. మానసిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య కూడా దేశంలో ఏయేటికాయేడు పెరుగుతోంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడిన వారి సంఖ్య 2018లో 10,134 మంది ఉంటే 2022లో ఆ సంఖ్య 14,600గా నమోదైంది. తెలంగాణలో ఐదేళ్లలో 2,590 మంది మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. కాగా కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్‌లలో ఆత్మహత్యల రేటు అధికంగా ఉండగా, లక్షద్వీప్‌లో అతి తక్కువగా నమోదైంది.

**ఆత్మహత్య ఆలోచనల నుంచి మళ్లిస్తున్న టెలి మానస్**

చిన్న సమస్యను సైతం పెద్దగా ఆలోచించి ఆత్మహత్య వైపు అడుగువేసే ధోరణి పెరుగుతుండడంపై కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యను నివారించేందుకు వీలుగా 2022 అక్టోబర్‌లో 'నేషనల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రాం (టెలి%–%మానస్)'ను ప్రారంభించింది. ప్రస్తుతం దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 53 టెలి మానస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. మొబైల్ యాప్, వీడియో కన్సల్టేషన్ సౌకర్యాలు కూడా అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణలోని ఎర్రగడ్డ మానసిక వైద్య ఆసుపత్రిలో మానస్ కేంద్రం ఏర్పాటు చేయగా, ఈ కేంద్రానికి ఇప్పటివ రకు 1,61,477 ఫోన్‌కాల్స్ వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఫోన్ రాగానే మానసిక నిపుణులు బాధితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, ఆత్మహత్య ఆలోచనల నుంచి దూరం చేస్తున్నట్లు వివరించింది. దేశ వ్యాప్తంగా 53 టెలీ మానస్ కేంద్రాలకు ఇప్పటి వరకు 24.52 లక్షల కాల్స్‌ను వచ్చాయి.

# జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అధికారంలో ఉంది. సర్వే ప్రకారం, రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విషయంలో 28.40% మంది మాత్రమే మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీ, తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు అమలులో లోపాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. 'అప్పులు' అనే సాకుతో ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

జూబ్లీహిల్స్‌లో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, రోడ్ల గుంతలు, వీధి లైట్ల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు ప్రజల అసంతృప్తికి కారణాలుగా నిలుస్తున్నాయి.సర్వే ప్రకారం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి సునీతమ్మకు 46.60% మంది మద్దతు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిగా సునీతమ్మకు సానుభూతి ఓట్లు లభించే అవకాశం ఉంది. గోపీనాథ్ గతంలో ఈ నియోజకవర్గంలో మూడుసార్లు విజయం సాధించడం, స్థానికంగా ఆయనకు ఉన్న పట్టు ఈ అనుకూలతకు కారణం.కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, నవీన్‌యాదవ్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ సర్వేలో అజారుద్దీన్‌కు 22.72%, నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు లభించింది. అజారుద్దీన్‌కు ముస్లిం సామాజిక వర్గం నుంచి బలమైన మద్దతు ఉంది, అయితే నవీన్ యాదవ్ కుల, మత, పార్టీలకు అతీతంగా స్థానికంగా మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కాంగ్రెస్‌లోఇద్దరి మధ్య టికెట్ కోసం పోటీ ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కీలకం కానుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు ఉండగా, 12.5% మంది తమ అభిప్రాయం వెల్లడించకపోవడం గమనార్హం.సర్వేలో 65.90% మంది బీఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను అమలు చేయగల సామర్థ్యం కలిగి ఉందని భావించారు. కాంగ్రెస్‌కు 17.04%, బీజేపీకి 3.40% మద్దతు లభించగా, 13.65% మంది ఈ అంశంపై నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యం ఈ అభిప్రాయానికి బలం చేకూర్చింది. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం తగ్గడం ఈ ఫలితాల్లో స్పష్టమవుతోంది. ఇక పార్టీల పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 44.91%, కాంగ్రెస్‌కు 37.33% మద్దతు ఉంది. ఇతర పార్టీలకు 0.55%, నోటాకు 0.85% మద్దతు తెలిపారు. కానీ 13.02% మంది తమ అభిప్రాయాన్ని తెలపలేదు. బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు, గత పాలన ఘనతలు అనుకూల కారకాలుగా ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ అధికారంలో ఉండటం, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకునే అవకాశం దానికి బలం చేకూర్చుతోంది. ప్రజల్లో ఒక వర్గం 'అధికార పార్టీకి ఓటు వేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి' అనే భావనలో ఉంది.

## వచ్చే నెలాఖరులో స్థానికం!

-మొదటిపేజీ తరువాయి

చేయాలనేదానిపైనా సమావేశంలో చర్చించారు. పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు జరిపినట్లు నేతలు తెలిపారు. రిజర్వేషన్ల అంశం తేలేవరకూ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి వీలుగా అవసరమైతే హైకోర్టును మరింత గడువు అడిగే అవకాశాలనూ పరిశీలించాలని మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించినట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఎప్పటివరకు జాప్యం చేస్తుందో తెలియనందున ఏం చేయాలో తేల్చేందుకు పీఏసీ సమావేశంలో చర్చించాలని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ**

పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపైనా సీఎంతో ముగ్గురు నేతలు చర్చించారు. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు, పాత కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తలెత్తుతున్న విభేదాలను చక్కదిద్దాలని పీసీసీ అధ్యక్షుడికి రేవంత్‌రెడ్డి సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే నేతలపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరుపుతోందని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నందున నేతల మధ్య సఖ్యత కుదిర్చి... అందరూ కలసికట్టుగా పనిచేసేలా చూడాలని సమావేశంలో నిర్ణయించారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

-మొదటిపేజీ తరువాయి

సోమవారం ఈ మూడు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశంఉందని, ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి రుతుపవనాల కదలికలు చురుగ్గా ఉండడంతోపాటు రాష్ట్రమంతటా ఆకాశం మేఘావృతమవ్వడంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనమయ్యాయి. ఆదివారం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు సెల్సియస్ తక్కువగా నమోదయ్యాయి. ఆదివారం గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 30.8 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 20 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది.

**15 శాతం అధిక వర్షపాతం**

నైరుతి సీజన్ వర్షాలు సంతృప్తికరంగా ఉన్నాయి. ఆదివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా 47.81 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 54.98 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే 15 శాతం అధికంగా వర్షాలు నమోదైనట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 5 జిల్లాల్లో అత్యధికంగా, 9 జిల్లాల్లో అధికంగా వర్షాలు కురిశాయి. 19 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ఆదివారం ఒక్కరోజు రాష్ట్రంలో సగటున 1.51 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## బీజేపీ పల్లె బాట

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పల్లె బాటలో భాగంగా రాష్ట్రంలోని 566 మండలాల పరిధిలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు. తమకు కేటాయించిన మండలాల్లో పర్యటిస్తారు. స్థానికంగా వివిధ సంఘాలతో నిర్వహించే సమ్మేళనాలు, రచ్చబండ కార్యక్రమాలకు హాజరవుతారు. పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికకు పోటీపడుతున్న నాయకులతో సమావేశమవుతారు. అదే మండలంలో రాత్రి బస చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత ఈ నెల 21, 22 తేదీల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు రంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. మండల, జిల్లా ర్యాలీలు పూర్తయిన తర్వాత ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్‌ఎసలు స్థానిక సంస్థలను ఎలా నిర్వీర్యం చేశాయో వివరిస్తూ ఈ నెల 21 నుంచి 25 వరకు మండల స్థాయిలో నిరసన ర్యాలీలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. అనంతరం 26 నుంచి వచ్చే నెల 2 వరకు జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి కలెక్టర్లకు స్థానిక సమస్యలపై వినతి పత్రాలు అందజేస్తామన్నారు.

**రాహుల్‌కు రాజకీయాలపై అవగాహన లేదు: ప్రభాకర్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి రాజకీయాలపై అవగాహన లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ఒక పెద్ద ప్రాంతీయ పార్టీగా మిగిలిందని ఎద్దేవా చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రభాకర్ మాట్లాడారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ వారసత్వ, ఓడిపోయే పార్టీగా మిగిలిపోయిందని పేర్కొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఖైరతాబాద్

తెలంగాణలో మత్స్యకారుల (గంగపుత్రుల) సంక్షేమం, మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గంగ తెప్పోత్సవం అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లో గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, చేపల వృత్తిదారులకు కోల్డ్ స్టోరేజీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గంగపుత్రుల సమస్యలపై ముఖ్యమంత్రితో ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవలే మత్స్యకారుల అభివృద్ధికి రూ. 120 కోట్లు విడుదల చేశామని కూడా ఆయన గుర్తు చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, చేపలంటేనే తెలంగాణ గుర్తుకు వచ్చేలా మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేద్దామని సూచించారు. కుల వృత్తులన్నింటికీ పూర్వ వైభవం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు వేస్తున్నారని ఆయన తెలిపారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సరిగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు. ఈ నిధులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, కేంద్రం 60 శాతం సబ్సిడీ ఇస్తున్నందున, రాష్ట్రం కూడా 40 శాతం సబ్సిడీ ఇవ్వాలని ఆయన కోరారు. గంగపుత్రులు చేపలు పట్టడంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయం నుంచి హుస్సేన్‌సాగర్‌లోని గంగమ్మ దేవాలయం వరకు భారీ శోభాయాత్ర జరిగింది. ఇందులో 250 బోనాలు, గంగతెప్పలు, వలలు, జోగిణీ మహిళల నృత్యాలు, పోతరాజుల వీరంగాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అండతోనే ప్రభుత్వాలు: మహేశ్ గౌడ్**

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కలయికే భారతదేశమని.. మనం లేకుంటే దేశమే లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మన అండతోనే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న వారు మతాల పేరుతో చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనార్టీల సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మహేశ్‌గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ముందుగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. మహారాష్ట్రలో మోదీ గెలవడానికి ఓట్ చోరీ చేశారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఐక్యంగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని.. రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత కూడా సామాజిక న్యాయంపై చర్చ జరుగుతోందని మంత్రి పొన్నం అన్నారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలు ఐక్యత పాటించాలని.. మన జాతి కోసం, సమస్యల పరిష్కారం కోసం కలిసి ఉద్యమించాలని చెప్పారు.

# అట్టహాసంగా ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**గన్నవరం**



వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య), ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరావు ఇతర పాలకవర్గ సభ్యులతో ఆదివారం ఉదయం గన్నవరం మార్కెట్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ నాయకులు బచ్చుల బోసు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన వారికి కులమతాలకు అతీతంగా పదవులు ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం లోని పార్టీ పదవుల్లో ఎక్కువ శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ,సామాజిక వర్గాలకు ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఇందుకు మార్కెట్ కమిటీ పాలక వర్గం ఉదాహరణ అని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వద్రణం హరిబాబు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులు ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పరంగాను నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మంచిని ఆదరించి చెడ్డ వ్యక్తుల దూరంగా పెడతారని చెప్పారు ఏఎంసి చైర్మన్ గా నరసయ్య అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. ఆయన ఇంటిపై దాడి చేసి కార్లు ధ్వంసం చేసినా వెనుకడుగు వేయకుండా గత ఎన్నికల్లో అరాచక శక్తులకు ఎదురు నిలిచి పోరాటం చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతులకు చేదోడువాదోడుగా ఉండాలని సూచించారు. ఆరుగాలా కష్టపడిన రైతుకు గిట్టుబాటు ధరకు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ప్రస్తుతం రూ. 6.5 కోట్ల ఆదాయాన్ని సంవత్సర కాలంలో 8.30 కోట్లకి పెంచేలా పనిచేయాలని, టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి వేరు కాదని రెండు పార్టీలు ఒక్కటిగా కలిసి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో తాను వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఇదే గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ తదితరులు, తన ఓటమికి ఎంతగానో కృషి చేశారని వారిద్దరి వల్లే తాను ఓటమి చెందానని తెలిపారు. 2024 ఎన్నికల్లో అంతకన్నా రెట్టించిన ఉత్సాహంతో తనను గెలిపించేందుకు పనిచేశారని, నరసయ్యను పార్టీ మారాలని వైసిపి నాయకులు ఎంత ఇబ్బంది పెట్టినా వేరవక టిడిపికి పనిచేశారని గుర్తు చేశారు. పులివెందుల కన్నా దారుణంగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులను అడ్డుకొని గన్నవరంలో విజయాన్ని కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. నరసయ్యకు పదవి రావటానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు బచ్చుల బోస్ లకు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. టిడిపికి కంచుకోటగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో పార్టీని మరింత ప్రతిష్టపరిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇప్పటికే 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు రానున్న నాలుగేళ్ల కాలంలో గన్నవరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని యార్లగడ్డ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, దొంతు చిన్న, గూడపాటి తులసిమోహన్, దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్నరామారావు,వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయి కళ్యాణి, కలపాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ చైర్మన్ నరసయ్యతోపాటు వివిధ ప్రాంతాల నుంచి పాలకవర్గ సభ్యులు ర్యాలీగా గన్నవరం చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున హాజరైన నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ పండుగ వాతావరణంలో పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఏపీయుడబ్ల్యూజే ఎజెండా

**గన్నవరం**




రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీయూడబ్ల్యూజే పని చేస్తుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గన్నవరం బుధవారం రోడ్లోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం యూనియన్ పథకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. సీనియర్ జర్నలిస్టులు మున్నంగి నిరీక్షణరావు, ధనియాల అప్పారావులకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 1957 వ సంవత్సరం మానికొండ చలపతిరావు ఏర్పాటుచేసిన యూనియన్ అంచలంచెలగా ఎదుగుతూ నేడు 13వేలకు పైగా సభ్యత్వాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద యూనియన్ గా అవతరించిందన్నారు. నేడు రాష్ట్రంలో జర్నలిస్టులకు అందుతున్న వివిధ పథకాలు యూనియన్ కృషి ఫలితంగానే వచ్చాయని వివరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర అసెంబ్లీల ప్రస్తావించి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోడూరు రామకృష్ణ,కలపాల కరుణాకర్, బడుగు గౌరీ శంకర్, చింతా రాంబాబు, దాసరి చెంచు కృష్ణ, రామెళ్ళ శివరాంబాబు, అవ్వారు గోవిందరాజులు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కొమ్మూరి పవన్, కాళికిరణ్, నూకల శ్రీకాంత్, రేమల్లి రాజేష్, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, సుంకర మహేష్, నల్లగంచు రామకృష్ణ, కోటేశ్వరరావు, ప్రసన్న, ఎస్కె.రహీమ్, శ్రావణ్, సుధీర్, అబ్బూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

**న్యూఢిల్లీ**

వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించింది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్‌కు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో విశేష అనుభవం ఉంది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రానికి చెందిన అభ్యర్థిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి ఉంటారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో తాము విపక్షాలతో కూడా సంప్రదిస్తున్నామని, ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించాలని వారిని కోరుతున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభల్లో 786 మంది సభ్యులుండగా, ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి కనీసం 394 ఓట్లు అవసరం. అయితే ఎన్డీఏ కూటమికి రెండు సభల్లో కలిపి 422 ఓట్లు ఉన్నాయి. దీంతో ఆ అభ్యర్థి ఎన్నిక నల్లేరు మీద బండిగా భావిస్తున్నారు. కాగా, ఇంతకుముందు ఉప రాష్ట్రపతిగా పనిచేసిన జగదీప్ ధన్‌ఖడ్ కూడా ఆ పదవికిలోకి రాకముందు గవర్నర్‌గా పనిచేశారు. ఈ ఎన్నికకు నామినేషన్ దాఖలుకు ఆగస్టు 21 ఆఖరు తేదీ. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖ నేతలు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి దింపేందుకు సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కార్యాలయంలో సమావేశం కానున్నట్టు ఇండియా కూటమి తెలిపింది.



**'తమిళనాడు మోదీ'గా గుర్తింపు**

ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ 1957, అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. తమిళనాడులో ప్రభావవంతమైన గౌండర్ సామాజిక వర్గానికి చెందిన ఈ ఓబీసీ నేతకు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో సుమారు 40 ఏండ్ల అనుభవం ఉంది. తమిళనాడు మోదీగా ఆయనను పిలుస్తారు. 2003 నుంచి 2006 వరకు ఆయన తమిళనాడు బీజేపీ అధ్యక్షునిగా పనిచేశారు. విశేష రాజకీయ అనుభవం ఉన్న ఆయన తమిళనాడులో రెండు సార్లు ఎంపీగా చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా 2024, జూలై 31న బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు 2023 ఫిబ్రవరి 18 నుంచి 2024 జూలై 30 వరకు జార?ండ్ గవర్నర్‌గా, 2024 మార్చి నుంచి జూలై వరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా 2024 మార్చి నుంచి ఆగస్టు వరకు పనిచేశారు.

## భాజపాను అఫిడవిట్ అడగలేదేం!

**సాసారాం, ఔరంగాబాద్ (బిహార్):**

ఎన్నికల సంఘం (ఈసీ)పై మీడియా ఎదుట తాను చేసిన ఆరోపణలకు అఫిడవిట్ అడిగారని, అనురాగ్ ఠాకుర్ వంటి భాజపా నేతలు అదే మాట్లాడినా ఈసీ పట్టించుకోదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ నిలదీశారు. "మోదీ, అమిత్ షా, ఈసీ స్పష్టంగా వినాలి.. మీ అధికారుల బెదిరింపులకు నేను, తేజస్వి భయపడబోం. ప్రజలకు నిజాలు చెబుతూనే ఉంటాం" అని అన్నారు. భాజపాతో కలిసి ఈసీ ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఇప్పుడు యావత్తు దేశానికి తెలిసిపోయిందన్నారు. బిహార్‌లోని 20 జిల్లాల మీదుగా 1,300 కిలోమీటర్ల మేర కొనసాగే 'ఓటర్ అధికార్ యాత్ర'ను సాసారాం నగరం నుంచి ఆదివారం ప్రారంభించిన రాహుల్ ఈసీపై ఆరోపణలను తీవ్రతరం చేశారు. ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) పేరిట బిహార్‌లో ఓట్ల తొలగింపు, చేర్పుల వంటి కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. 'ఇండియా' కూటమి దీనికి అనుమతించబోదని, ఓటు అధికారాన్ని పేదల నుంచి దూరం కానివ్వబోమని తెలిపారు. "మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి సత్తా చాటింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మాదే విజయమనే అంచనాలు వెలువడ్డాయి. నాలుగు నెలల్లోనే కోటిమంది కొత్త ఓటర్లు వచ్చి చేరడంతో భాజపా కూటమి గెలిచింది. ఎక్కడైతే ఓట్లు పెరిగాయో అక్కడ కాషాయ పార్టీ గెలిచింది. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, భాజపా ప్రయత్నిస్తున్నాయి. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే ఈ యాత్రను ప్రారంభించాం.

**ఒత్తిడితోనే కులగణనకు మోదీ అంగీకారం**

మోదీ సిసలైన కులగణనను చేయించరని నాకు తెలుసు. ఇండియా కూటమి మాత్రమే ఆ పని చేయగలదు. కేవలం ఒత్తిడితోనే ప్రధాని కులగణనను ప్రకటించారు.. అది కార్యరూపం దాల్చదు" అని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ఔరంగాబాద్ సభలో రాహుల్ మాట్లాడుతూ ఆదివారం ఈసీ నిర్వహించిన మీడియా సమావేశాన్ని ప్రస్తావించారు. "ఈసీని నేను ఒక్కటే అడగాలనుకొంటున్నా. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీపై నిబంధనలను ప్రభుత్వం ఎందుకు మార్చింది? మీకు తెలుసా.. 2023లో చేసిన చట్టం ప్రకారం ఎన్నికల కమిషనర్లపై ఎటువంటి కేసును మనం పెట్టలేం. దేశంలోని ఏ కోర్టులోనూ వారిపై కేసు పెట్టకూడదు. ఓటుచోరీలో తమకు సహకరిస్తున్న ఈసీని ఆదుకునేందుకే నరేంద్ర మోదీ, అమిత్‌షా ఈ చట్టం తెచ్చారు. ఇంటి నుంచి బయటికి వెళ్లొద్దని డాక్టర్లు చెప్పినా వినకుండా నా కోసం సభకు వచ్చిన లాలూజీకి మనసారా ధన్యవాదాలు చెబుతున్నా" అని రాహుల్‌గాంధీ అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నడిపిన జీపులో రాహుల్ గాంధీ నిలబడి ఉండగా, ఇతర మహాగఠ్‌బంధన్ నేతలు అందులో కూర్చొని సభకు వచ్చారు. రాహుల్‌ను "హమారే బడేభాయ్" అంటూ తేజస్వీ తన ప్రసంగంలో పేర్కొనడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన ముకేశ్ సహానీ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సీపీఎంకు చెందిన సుభాషిణి అలి, సీపీఐ నేత పి.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలకు సహకరించండి

**దిల్లీ**



తదుపరి తరం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలను దీపావళికి ముందే అమల్లోకి తీసుకొచ్చేందుకు సహకరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రతిపాదిత సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. అదేవిధంగా చిన్న, భారీ వ్యాపారులకూ మేలు చేస్తుందన్నారు. దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని తగ్గించేందుకు దాదాపు రూ.11 వేల కోట్లతో నిర్మించిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జీఎస్టీ చట్టాన్ని మరింత సరళీకరించాలని, పన్ను రేట్లను సవరించాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని మోదీ తెలిపారు. "సంస్కరణలు సుపరిపాలన పురోగతిని సూచిస్తాయి. ఈ కారణంగానే నిరంతర అభివృద్ధికి మేం ప్రాధాన్యం ఇస్తాం. సమీప భవిష్యత్తులో ప్రజల జీవన పరిస్థితులు, వ్యాపార కార్యకలాపాలు మరింత సులభతరంగా, సౌకర్యవంతంగా మార్చడం లక్ష్యంగా జీఎస్టీలో సంస్కరణలను తీసుకొస్తున్నాం. వచ్చే దీపావళికి ప్రజలు పండుగను మరింత సంతోషంగా జరుపుకొనేలా ఈ సంస్కరణలు రెట్టింపు ప్రయోజనాలను కలిగిస్తాయి" అని మోదీ పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రతిపాదిత ముసాయిదాను కేంద్రం అన్ని రాష్ట్రాలకు పంపిందన్నారు.

**అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు**

ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు తిరోగమన చట్టాలను కొనసాగించాయని మోదీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## భారత్‌కు తిరిగొచ్చిన గగన యాత్రికుడు



దిల్లీ: యాక్సియం-4 మిషన్ ద్వారా రోదసియాత్ర పూర్తిచేసుకున్న వ్యోమగామి శుభాంశు శుక్లా ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. దిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్ ఘన స్వాగతం పలికారు. శుభాంశు భార్య కామ్నా శుక్లా, కుమారుడు కియాష్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చిన ప్రజలు డ్రమ్స్ వాయిస్తూ, త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ సందడి చేశారు. శుభాంశు వెంట మరో వ్యోమగామి ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ కూడా ఉన్నారు. అంతరిక్ష యాత్ర కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా శుభాంశు శుక్లా అమెరికాలో ఉన్నారు. జూన్ 25 నుంచి జులై 15 వరకూ ఆయన రోదసి యాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే. భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరిన ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారు. భూమికి తిరిగి వచ్చినప్పటి నుంచి అమెరికాలోనే ఉంటున్నారు.

**నేడు లోక్‌సభలో ప్రత్యేక చర్చ**

శుక్లా.. సోమవారం ప్రధాని మోదీతో భేటీ అవుతారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న దిల్లీలో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో శుక్లా పాల్గొంటారు. 'ఐఎస్ఎస్‌కు భారత తొలి వ్యోమగామి' అనే అంశంపై సోమవారం లోక్‌సభలో చర్చకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

# ఈ సంక్షోభాన్ని దాటేదెలా?



రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపాలంటూ వరస బెదిరింపులతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌ను లొంగదీసుకోవాలని చూస్తున్న తరుణంలో మన విదేశాంగ శాఖ తొలిసారి నేరుగా బదులీయటం కీలక పరిణామం. దీనికి రెండురోజుల ముందు స్థానిక తయారీ ఉత్పత్తుల్ని, సరుకుల్ని కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ పౌరులకు పిలుపునిచ్చారు. అమెరికాలో గత కొన్ని దశాబ్దాలుగా అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తూ వచ్చిన అస్తవ్యస్త విధానాల పర్యవసానంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి ట్రంప్ అమలుచేసిన తప్పుడు నిర్ణయాలు తోడై ఆర్థికవ్యవస్థను ఊపిరాడకుండా చేస్తున్నాయి. వాటి నుంచి బయటపడటం కోసం ఆయన ప్రపంచ దేశాలపై ఆర్థిక దండయాత్ర మొదలుపెట్టారు. చైనాపై 145 శాతం సుంకాల మోత మోగించటంతో మొదలుపెట్టి తన సన్నిహిత దేశాలపై సైతం దాదాపు 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించి, అనంతరకాలంలో వెనక్కితగ్గారు. ఈ దశలో ఆయన మన జోలికి రాలేదు. మోదీతో 2016 నుంచీ ఉన్న సాన్నిహిత్యంతో ఆయన తాను చెప్పినట్టు వింటా రని ట్రంప్ భ్రమపడ్డారు. తీరా కథ అడ్డం తిరిగేసరికి ఆగ్రహోదగ్రుడవుతున్నారు. అందుకే కావొచ్చు... జపాన్, దక్షిణ కొరియా, వియత్నాం, బంగ్లాదేశ్, ఇండొనేసియాలపై 15%-%20 శాతంమధ్య సుంకాలు విధించిన పెద్ద మనిషి మన దగ్గరకొచ్చేసరికి ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరిన్ని రెట్లు పెంచుతానని హెచ్చరించారు. స్వదేశంలో సంపన్నులకూ, పారిశ్రామికవేత్తలకూ లక్షల కోట్ల డాలర్ల పన్ను రాయితీలు ప్రకటించి, ప్రపంచ దేశాలపై అదనపు సుంకాలు విధించటం ద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవాలన్నది ఆయన పథకం. దీన్ని చూసీచూడనట్టు వూరుకుంటే ఈ బాణీయే కొనసాగిస్తారు. అమెరికా పాటించే ద్వంద్వ ప్రమాణాలు ఎవరికీ తెలియనివి కాదు. కానీ ట్రంప్ మరింత నిస్సిగ్గుగా వాటిని ఆచరిస్తున్నారు. ఒకపక్క తమ అణు పరిశ్రమలకు కావాల్సిన యురేనియం హెక్సాఫ్లోరైడ్ అయినా, విద్యుత్ వాహనాల తయారీలో అవసరమైన ప్లాటినం రకానికి చెందిన రసాయన మూలకం పలాడియం, ఎరువులు, రసాయనాలు వంటివి రష్యా నుంచి ఇప్పటికీ దిగుమతి చేసుకుంటూ... మనం మాత్రం ముడి చమురు కొనకూడదని శాసిస్తున్నారు. అందుకే మోదీ స్వదేశీ ఉత్పత్తుల్నీ, సరుకులనూ కొనటం అత్యవసరమని ప్రజలకు పిలుపునిచ్చారు. వర్తమాన తరుణంలో స్వదేశీ నినాదం సరైనది. అయిదేళ్లక్రితమే మోదీ ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఈ విషయంలో పెద్దగా చేసిందేం లేదు. అంతక్రితం ఉన్న యూపీఏ ప్రభుత్వం గురించి చెప్పనవసరం లేదు. గతంలో ప్రణాళికా సంఘం, ఇప్పుడు నీతి ఆయోగ్... అలాగే సాంకేతిక నిపుణుల మాట చెల్లుబాటవుతూ వచ్చింది. ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ ఈ విషయంలో ప్రభుత్వాన్ని గతంలో పలుమార్లు తీవ్రంగా తప్పుబట్టింది. కానీ మారిందేమీ లేదు. ట్రంప్ ఒక్కరే కాదు...బ్రిటన్, ఈయూలు సైతం తమ వినియోగవస్తువులపై, యంత్ర పరిక రాలపై సుంకాలు తగ్గించమంటున్నాయి. అందుకు తలొగ్గితే మన సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) దెబ్బతింటాయి. అమెరికా ఒత్తిళ్లకు లొంగితే మన సాగు రంగం, పాడి పరిశ్రమ రంగం ఇబ్బందుల్లో పడతాయి. ఆ రెండు రంగాలపైనా 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడతారు. ఇవిగాక జన్యుమార్పిడి చేసిన మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి చేసు కోవాలని అమెరికా కోరుకుంటోంది. ఇది ప్రమాదకరం. వాటి సంగతలావుంచి వర్తమాన అనిశ్చిత వాతావరణంలో మనమే కాదు...దేశాలన్నీ ఆత్మరక్షణ బాటపట్టాయి. తమ దేశానికొచ్చే విదేశీ సరుకుపై అధిక సుంకాలు విధించటం, విదేశాలకు ఎగుమతయ్యే తమ సరుకుకు తక్కువ సుంకాల కోసం ఒత్తిళ్లు తీసుకురావటం రివాజైంది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండ క్టర్‌లు, రక్షణ, సౌరశక్తి రంగాలకు పెద్దయెత్తున ప్రోత్సాహకాలు ఇవ్వాల్సివుంది. పెంచిన సుంకాల పరిధిలో ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, ఇంధన ఉత్పత్తులు వగైరాలను ట్రంప్ మినహాయించారు. 'జాతీయ ప్రయోజనాల రీత్యా' ఈ నిర్ణయం తీసుకున్నారట. కానీ ఆ ఉత్పత్తుల ధరల్ని పెంచటం ద్వారా అదనపు రాబడికి వ్యూహరచన చేస్తే అమెరికా సృష్టించదల్చుకున్న సంక్షోభంనుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే వాటికి మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తేనే ఇదంతా సాధ్యం. ఇప్పటికే స్వావలంబన దిశగా అడుగులేసివుంటే వేరుగా వుండేది. ఇప్పటికిప్పుడు తీసుకునే చర్యల నుంచి వెంటనే ఫలితాన్ని ఆశించలేం. ఈలోగా అమెరికా కోరుతున్నదేమిటో, మన తిరస్కరణకు కారణమేమిటో పార్లమెంటు వేదికగా తేటతెల్లం చేయాలి. అది జరిగితేనే ప్రజలు మరింత దృఢంగా మద్దతిస్తారు.

# ఇక జియో పొలిటికల్ షిఫ్ట్




రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు అంటూ ఉండరంటారు కదా.. అయితే ఇది కొన్ని సందర్భాల్లో దేశాలకూ వర్తిస్తుంటుంది. ప్రత్యర్థిగా భావిస్తున్న దేశాలతోనే జట్టుకట్టే పరిస్థితి ఉండొచ్చు. ఇప్పుడు భారత్ ? చైనా బంధం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తోంది. ఓవైపు ట్రంప్ దూకుడు భారత్, చైనాకు చాలానే కలిసి వస్తోంది. జియోపొలిటికల్ షిఫ్ట్ అనేది ఒకటి ఉంటుంది. ట్రంప్ కారణంగా ఇది వర్కవుట్ అవుతోంది.భారత్ చైనా మధ్య స్నేహబంధం. ఒక నమ్మకం సరికొత్త బంధానికి పునాది వేస్తుంది. ఒక అవకాశం.. సత్సంబంధాలను పెంచుతుంది. ఒక అవసరం కలిసి నడిచేలా చేస్తుంది. ఇది ఇప్పుడు భారత్ చైనాకు వర్తిస్తుంది. ఎందుకంటే 2020లో గాల్వన్ లోయలో ఘర్షణ తర్వాత కథ అంతా మారిపోయింది. దూరం పెరిగింది. అయితే ఆ దూరం ఎప్పుడూ అలాగే ఉండదు కదా. ఇటీవలి పరిస్థితులు కలిసి వచ్చాయి. రెండు దేశాల మధ్య మళ్లీ కొత్తబంధం చిగురించేలా చేశాయి. భారత ఉత్పత్తులపై ట్రంప్ 50 శాతం టారిఫ్ లు విధించిన తర్వాత ఈ రెండు దేశాలు దగ్గరవుతున్నాయని ఇప్పుడు అనుకుంటున్నారు. అయితే మార్చిలో చైనాపై 20 శాతం ట్రంప్ టారిఫ్ లు విధించినప్పుడే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. అమెరికా ఓవరాక్షన్ కు చెక్ పెట్టేందుకు, పవర్ పాలిటిక్స్ ను అడ్డుకునేందుకు కలిసి పని చేద్దామన్నారు. అప్పటి నుంచే భారత్ ? చైనా మధ్య పరిస్థితులు అనుకూలించడం మొదలైంది. చెప్పాలంటే మొదట ఒక మెట్టు చైనానే దిగింది. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి రాక. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఢిల్లీకి వస్తున్నారు. జాతీయ భద్రతా సలహాదారు దోవల్ తో భేటీ అవుతారు. ఈనెల 31న ప్రధాని మోడీ చైనా పర్యటన కంటే ముందుగానే ఈ పరిణామం చోటు చేసుకుంటుండడం ఆసక్తికరంగా మారుతోంది. ఎందుకంటే మాట్లాడుకునేవి చాలా ఉన్నాయి. పరిష్కరించుకునేవీ ఉన్నాయి. సో ఇటీవలి కాలంలో భారత్ చైనా ప్రతినిధులు, ప్రభుత్వ వర్గాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. రాజకీయంగా పరస్పర విశ్వాసం పెంచుకోవడం, సహకారాన్ని విస్తరించడం ఇవన్నీ రెండు దేశాల మధ్య బంధాన్ని మరో లెవెల్ కు తీసుకెళ్లేలా కనిపిస్తున్నాయి ట్రంప్ టారిఫ్ లకు చెక్ పెడుదామని చైనా ముందుకు రావడం, ప్రధాని మోడీ ఏడేళ్ల తర్వాత చైనాకు వెళ్లాలని డిసైడ్ అవడం, సరిహద్దు వాణిజ్యం మళ్లీ ప్రారంభించాలని అనుకోవడం, బార్డర్ లో పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించడం, డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభించాలనుకోవడం, చైనీస్ పౌరులకు టూరిస్టుల వీసాల మంజూరుపై ముందడుగు పడడం, చైనా కంపెనీల పెట్టుబడుల నిబంధనలను సడలించాలనుకోవడం ఇవన్నీ కీలక పరిణామాలుగా కనిపిస్తున్నాయ్. సరిహద్దు వాణిజ్యం మళ్లీ మొదలు పెట్టేలా చర్చలు. ఓవరాల్ గా చూస్తే భారత్ చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం, ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఏర్పడిన ఉద్రిక్తతల నుంచి రిలీఫ్ కనిపిస్తోంది. ఈ సంబంధాలు పెరగడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు, భారత్‌పై విధించిన అధిక టారిఫ్ లు కీలకంగా మారాయి. ఫస్ట్.. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నిలిపేసిన సరిహద్దు వాణిజ్యాన్ని పునఃప్రారంభించేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ ట్రేడ్ ఉత్తరాఖండ్ లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్ షిప్కీ లా పాస్, అలాగే సిక్కిం నాథు లా పాస్ ఇలా మూడు హిమాలయన్ సరిహద్దుల ద్వారా జరుగుతుంది. ఈ సరిహద్దు వాణిజ్యం విలువలో చిన్నదైనప్పటికీ రెండు దేశాల మధ్య సామాజిక ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడంలో కీ సిగ్నల్ గా ఉంది. సో ఇది త్వరలో ప్రారంభించాలనుకోవడంపై చైనా రియాక్ట్ అయింది. ఈ వాణిజ్యంతో సరిహద్దు ప్రాంత వాసుల లైఫ్ క్వాలిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నది చైనా. 2020కి ముందున్న పెట్రోలింగ్ విధానం పునరుద్ధరణ. భారత్ చైనా మధ్య దౌత్యపరమైన పురోగతి కూడా కనిపిస్తోంది. 2024 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందంతో 2020కి ముందు ఉన్న పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ఇదొక కీలక ముందడుగుగా మారింది. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 31న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ ? వాఅూ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. ఏడేళ్ల తర్వాత చైనా పర్యటనకు మోడీ వెళ్తుండడం ఇదే తొలిసారి. ఈ టైంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ జరగనుంది. అటు 2020 నుండి నిలిపేసిన డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రెడీగా ఉండాలని విమానయాన సంస్థలకు కేంద్రం సూచించింది కూడా. చైనాతో భారత్‌కు 85 బి. డాలర్ల వాణిజ్య లోటు. సో ఈ ప్రయత్నాలన్నీ ఆర్థిక దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక ముందడుగుగా మారుతాయి. వాణిజ్యం, చర్చలను తిరిగి ప్రారంభించడం ద్వారా రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించడానికి సహకారాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడనున్నాయి. అటు వాణిజ్య బంధంపైనా ఫోకస్ పెడుతున్నాయి. 2023-24లో భారత్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ద్వైపాక్షిక వాణిజ్యం 118.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే ఇండియా 85 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని తగ్గించేందుకు చైనాలో మన మెడిసిన్స్, అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ యాక్సెస్‌ను పెంచాలని భారత్ కోరుతోంది. సో రాబోయే రోజుల్లో అన్నీ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా అమెరికాను ఎదుర్కోవడం చైనాకు కీలకం. అందుకు భారత్ సపోర్ట్ కావాలి. అదే సమయంలో మన ప్రాధాన్యతలకు మనకు ఉన్నాయి. అయితే చైనాను పూర్తిగా నమ్మకుండా జాగ్రత్తగా వ్యవహరించడమే కీలకమైన విషయం. ట్రంప్ టారిఫ్‌లతో మారిన కథ. కొన్ని అవకాశాలు ఆటోమేటిక్ గా కలిసి వస్తాయి. ఇప్పుడు భారత్ చైనా సంబంధాల మెరుగువడంలో కూడా చాలానే కలిసి వచ్చాయి. ఈ రెండు దేశాల దౌత్య సంబంధాలకు ఈ ఏప్రిల్ లో 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఆ సందర్భంగా చైనా అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి పరస్పర అభినందనలు తెలుపుకోవడం దగ్గర్నుంచి ఇప్పుడు స్ట్రాటజిక్ రీ సెట్ దాకా చాలా పరిణామాలు జరుగుతున్నాయ్. రష్యా నుంచి ఆయిల్, ఆయుధాలు కొనడం ఆపకపోతే భారత్ పై 50 శాతం టారిఫ్ లు వేస్తానని ట్రంప్ ప్రకటించిన తర్వాత కథ మారింది. ఇది భారత్ అమెరికా సంబంధాలపై చాలా ఎఫెక్ట్ చూపింది. ఓవైపు పాకిస్తాన్ ను అమెరికా దగ్గర తీస్తోంది. ఇటు భారత్ చైనా మధ్య పొలిటికల్ షిఫ్ట్ కనిపిస్తోంది. చైనాపై 20 శాతం సుంకాలు, భారత్ పై 50 శాతం సుంకాలు విధించారు ట్రంప్. దీంతో ఈ రెండు దేశాలు అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టే దిశగా కదులుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ ఇండిపెండెన్స్ డే స్పీచ్ లోనూ మనం ప్రపంచ మార్కెట్లలో మన సత్తా చాటుకోవాల్సిన టైం వచ్చిందని గుర్తు చేశారు. భారత్ ? చైనా వాణిజ్య సంబంధాల మెరుగుదల. ట్రంప్ అమెరికా ఫస్ట్ అన్న విధానం అలాగే అధిక సుంకాలు భారత్ ? చైనా మధ్య వాణిజ్య సంబంధాలు పెరగడంలో కీలక పాత్ర పోషించింది. సో తమ ఉత్పత్తులకు అమెరికా చెక్ పెడితే.. భారత్ మాత్రం అన్ని ప్రత్యామ్నాయ ఆప్షన్లు చూస్తోంది. అందుకే డైవర్సిఫికేషన్ రూల్ ఫాలో అవుతోంది. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి ఉత్పత్తుల్ని షిఫ్ట్ చేసే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే చైనాతో వాణిజ్య బంధంపై ముందడుగు వేస్తోంది. చైనీస్ పెట్టుబడులపై ఆంక్షలను సడలించడం, వాణిజ్య మార్గాలను తెలవడం వంటి చర్యలకు ఓకే చెబుతోంది. క్లియర్ గా చెప్పాలంటే ట్రంప్ విధానాలు భారత్-చైనా సంబంధాలను స్ట్రాటజిక్ రీసెట్ వైపు నడిపిస్తున్నాయి. భారత్ అమెరికాతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూనే, చైనాతో ఆర్థిక సహకారాన్ని పెంచడం ద్వారా ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. అందుకే ఇవన్నీ జరుగుతున్నాయి. అంతకు ముందు కైలాస శిఖర దర్శన, మానస సరోవర యాత్రకు అడ్డంకులు తొలగించారు.

## నల్గొండ ఫోటో జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు



**నల్గొండ ఆగస్టు 17 ప్రభాత సూర్య** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలో నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు ఫోటో జర్నలిస్టులకు రైతు భరోసా రైతులకు బోనస్ ధర ఇందిరమ్మ ఇండ్లు చేయూత రాజీవ్ యువ వికాసం తెలంగాణలో ఉత్తమ వార్త చిత్రాలు ఫోటోగ్రఫీ పోటీలలో ముచ్చర్ల విజయ్ కుమార్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, కారింగు వెంకన్న, అవార్డులు గెలుపు పొందారు రాష్ట సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు శ్రీమతి సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ స్పెషల్ కమిషనర్ చేతులమీదుగా 19 తారీకు మంగళవారం నాడు గ్రీన్ పార్క్ హోటల్ హైదరాబాద్ లో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.

## వెల్మకన్నే గ్రామంలో బీరప్ప, పెద్దమ్మ బోనాల ఉత్సవాలు




**గట్టుప్పల్ ప్రభాత్ సూర్య 17** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నే గ్రామంలో బీరప్ప స్వామి, పెద్దమ్మ తల్లికి బోనాల జాతర భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం సాయంత్రం కొనసాగిన ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ బోనాలు మోసుకుని ఊరంతా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కుంకుమభరితమైన నృత్యాలు గ్రామ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సౌఖ్యశాంతులు, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగుపడాలని దేవతలను ప్రార్థించారు. బోనాల సందర్భంగా జానపద కళారూపాలు,, ఆటపాటలతో ఉత్సవం మరింత ఆకర్షణీయంగా జరిగింది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరూ ఏకతాటిపై పాల్గొని ఈ బోనాలను విజయవంతంగా నిర్వహించారు.

## గట్టుప్పల్‌లో ఏడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**గట్టుప్పల్, ఆగష్టు 17(ప్రభాతవార్త):** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం 7వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఏడవ విడత శిబిరంలో 472 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 87 మంది రోగులు కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక అయ్యారు. వీరిని వెంటనే హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికే మునుగోడు నియోజకవర్గంలో నిర్వహించిన ఆరు విడతల ఉచిత కంటి శిబిరాల్లో 4,355 మందికి పరీక్షలు జరిపి, 1,051 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశారు. గ్రామస్తులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ, “ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి” అని తెలిపారు.

## ఇక జియో పొలిటికల్ షిఫ్ట్..

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు అంటూ ఉండరంటారు కదా.. అయితే ఇది కొన్ని సందర్భాల్లో దేశాలకూ వర్తిస్తుంటుంది. ప్రత్యర్థిగా భావిస్తున్న దేశాలతోనే జట్టుకట్టే పరిస్థితి ఉండొచ్చు. ఇప్పుడు భారత్ ? చైనా బంధం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తోంది. ఓవైపు ట్రంప్ దూకుడు భారత్, చైనాకు చాలానే కలిసి వస్తోంది. జియోపొలిటికల్ షిఫ్ట్ అనేది ఒకటి ఉంటుంది. ట్రంప్ కారణంగా ఇది వర్కవుట్ అవుతోంది.భారత్ చైనా మధ్య స్నేహబంధం. ఒక నమ్మకం సరికొత్త బంధానికి పునాది వేస్తుంది. ఒక అవకాశం.. సత్సంబంధాలను పెంచుతుంది. ఒక అవసరం కలిసి నడిచేలా చేస్తుంది. ఇది ఇప్పుడు భారత్ చైనాకు వర్తిస్తుంది. ఎందుకంటే 2020లో గాల్వన్ లోయలో ఘర్షణ తర్వాత కథ అంతా మారిపోయింది. దూరం పెరిగింది. అయితే ఆ దూరం ఎప్పుడూ అలాగే ఉండదు కదా. ఇటీవలి పరిస్థితులు కలిసి వచ్చాయి. రెండు దేశాల మధ్య మళ్లీ కొత్తబంధం చిగురించేలా చేశాయి. భారత ఉత్పత్తులపై ట్రంప్ 50 శాతం టారిఫ్ లు విధించిన తర్వాత ఈ రెండు దేశాలు దగ్గరవుతున్నాయని ఇప్పుడు అనుకుంటున్నారు. అయితే మార్చిలో చైనాపై 20 శాతం ట్రంప్ టారిఫ్ లు విధించినప్పుడే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. అమెరికా ఓవరాక్షన్ కు చెక్ పెట్టేందుకు, పవర్ పాలిటిక్స్ ను అడ్డుకునేందుకు కలిసి పని చేద్దామన్నారు. అప్పటి నుంచే భారత్ ? చైనా మధ్య పరిస్థితులు అనుకూలించడం మొదలైంది. చెప్పాలంటే మొదట ఒక మెట్టు చైనానే దిగింది. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి రాక. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఢిల్లీకి వస్తున్నారు. జాతీయ భద్రతా సలహాదారు దోవల్ తో భేటీ అవుతారు. ఈనెల 31న ప్రధాని మోడీ చైనా పర్యటన కంటే ముందుగానే ఈ పరిణామం చోటు చేసుకుంటుండడం ఆసక్తికరంగా మారుతోంది. ఎందుకంటే మాట్లాడుకునేవి చాలా ఉన్నాయి. పరిష్కరించుకునేవీ ఉన్నాయి. సో ఇటీవలి కాలంలో భారత్ చైనా ప్రతినిధులు, ప్రభుత్వ వర్గాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. రాజకీయంగా పరస్పర విశ్వాసం పెంచుకోవడం, సహకారాన్ని విస్తరించడం ఇవన్నీ రెండు దేశాల మధ్య బంధాన్ని మరో లెవెల్ కు తీసుకెళ్లేలా కనిపిస్తున్నాయి ట్రంప్ టారిఫ్ లకు చెక్ పెడుదామని చైనా ముందుకు రావడం, ప్రధాని మోడీ ఏడేళ్ల తర్వాత చైనాకు వెళ్లాలని డిసైడ్ అవడం

# రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్లకు లేదు

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే నీపై రాళ్ల దాడి చేస్తారు..

రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే వచ్చిన నిధులను నేను తెచ్చానని జబ్బలు చరుచుకుంటున్నావు...

అవినీతి చేసే అధికారులు నియోజకవర్గంలో ఉండొద్దనే సాహసం రాజ్ గోపాల్ రెడ్డిది..

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సంస్థాన్ నారాయణపూర్ మండల నాయకుల హెచ్చరిక...





**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 17.( ప్రభాత సూర్య )::** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పది ఏళ్లు అధికార పార్టీలో ఉండి మునుగోడు నియోజకవర్గానికి ఏమీ చేయలేని నిస్సహాయుడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని అలాంటి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుకుంట్ల నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ... రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే రాళ్లదాడి చేస్తారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో జరిగిన అభివృద్ధిని, వచ్చిన నిధులను తానే చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మునుగోడు నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్న రాజగోపాల్ రెడ్డిపై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకవైపు రంగాల వారీగా అభివృద్ధి జరగడానికి నిధుల సమీకరణ, మరోవైపు పేద ప్రజల సంక్షేమంపై తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో గంటలు గంటలు సమీక్షలు జరుపుతూ మునుగోడు అభివృద్ధి నమూనాను తయారు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి కూసుకుంట్ల ప్రభాకర్ ఫౌండేషన్ పేరు మీద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సామాజిక కార్యక్రమాలతో ప్రజల ఆధరాభిమానాలు పొందుతున్న రాజగోపాల్ రెడ్డి ని చూసి ఓర్వ లేక పోతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకే అందాలనే కృతనిచ్చేయంతో పనిచేస్తూ రాజ్ గోపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా ఉంటున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో అధికారుల బదిలీలకు డబ్బులు తీసుకున్న హీన చరిత్ర కూసుకుంట్లదని తెలిపారు. కంపెనీల దగ్గర కమిషన్లు తీసుకుని కాలుష్యాన్ని ప్రజలపైకి వదిలిన చరిత్ర కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి, దోనూరి జైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కరెంటోత్ బిక్షపతి నాయక్, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ ఎలిజాల రామచంద్రం, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కడి చంద్రారెడ్డి, సుక్క స్వామి, కోడూరు బిరయ్య, బాలగోని మల్లేష్, పాలగోని వెంకటేష్, వాంకుడోత్ నాను తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా మీసేవ నూతన కార్యవర్గ ఎన్నిక



**నల్గొండ ఆగస్టు 17 ప్రభాత సూర్య** క్రాంతి కుమార్ రెడ్డి అధ్యక్షుడిగా నియామకం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ అధ్యక్షతన నల్గొండ జిల్లా మీ సేవ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కీర్తన, కార్యదర్శి ఓం ప్రసాద్, జానయ్య, మీడియా ఇంచార్జ్ రమేష్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్ మాట్లాడారు మీసేవ నిర్వాహకులకు నిరంతరం అందుబాటులో ఉంటానని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశానని తెలిపారు భవిష్యత్తులో ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకుంటారని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వేణు, లీగల్ అడ్వైజర్ ఉదయ్ కుమార్, హరి ప్రసాద్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## గట్టుప్పల్లో మాజీ సర్పంచ్ కుమార్తె వివాహం



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 17** గట్టుప్పల్ మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్ కుమార్తె వివాహానికి చండూరు మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బంధు మిత్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్జియం దేశంలో ఆకట్టుకున్న చిన్ని కృష్ణయ్య

కృష్ణాష్టమి వేడుకల్లో కన్నయ్య వేషధారణలో రియాన్ మిహిరాన్



**అనంతపురం, ఆగష్టు 17( ప్రభాత సూర్య)** బెల్జియంలో నివసిస్తున్న భారతీయులు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణ వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. ఈ నేపథ్యంలో జనగాని భారత్వజ్, శ్వేత దంపతుల కుమారుడు రియాన్ మిహిరాన్ కు కృష్ణుడు వేషధారణ వేసి బెల్జియం దేశంలో సందడి చేశారు. విదేశాల్లో ఉన్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు చేరవేయడం మనందరి బాధ్యత. శ్రీకృష్ణుని లీలలు, ఉపదేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని వారి తల్లి తండ్రిలు తెలిపారు.

## కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా తెల్లగొర్ల లింగస్వామి ఎన్నిక





**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** నేలకొండపల్లి శ్రీ సత్య సాయిబాబా మందిరంలో ఖమ్మం జిల్లా కళాకారులు సమావేశమై కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామవాసి తెల్లగొర్ల లింగస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఉపాధ్యక్షులు గా కొమ్ము రామ తమ్మిశెట్టి మమత నంద్యాల వీరభద్రం కోయ వెంకట్ నారాయణ కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా వడ్డే జగన్మోహన్రావు బొడ్డు బొందయ్య పగిడికత్తుల వెంకటేశ్వర్లు తేజ శివాజీ బట్టపూతల ప్రకాశం సహాయ కార్యదర్శులుగా షేక్ ప్రకృతి వాసుదేవ్ తేజావత్ బిక్షం కార్యవర్గ సభ్యులు తేజావత్ బోడి గోరంట్ల శ్రీను మేకల వెంకటేశ్వర్లు కల్లూరు వెంకటాచారి నెమలికొండ వెంకట బాబు తుమ్మలపల్లి అచ్చయ్య గౌరవ సలహాదారులు గా కన్నెకంటీ అంజయ్య ఏపూరి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులుగా చిలకబత్తిన వీరబాబు ను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా తునికి పార్టీ లక్ష్మాచారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మొక్క సత్యనారాయణ బానోతు పకీరమ్మ గుమ్మ సీతమ్మ కోయ వెంకట నారాయణ టి శ్రీనివాసరావు రామ్ లాల్ తెగుళ్ళ వడ్డె రామారావు దిగుళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా శాగ చంద్రశేఖర్ రెడ్డి

-హర్షం వ్యక్తం చేసిన పంతంగి గ్రామ బీజేపీ నాయకులు....



**చౌటుప్పల్.ఆగస్టు 17. ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన శాగ చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక కావడంతో ఆ గ్రామానికి చెందిన బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు శాగ చంద్రశేఖర్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ... తమ గ్రామానికి చెందిన యువకుడు బాజాపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అవడం తమ గ్రామానికి గర్వ కారణమన్నారు. శాగ చంద్రశేఖర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ఆయన పేరు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు. పంతంగి గ్రామం నుండి అత్యధిక మెజారిటీతో బిజెపి అభ్యర్థిని గెలిపించుకుని సత్తా చాటుతామని తెలిపారు. నల్గొండ జిల్లా బిజెపి నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శాగ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనికి శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తన శక్తి వంచన లేకుండా శ్రాయశక్తుల బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతటి వేణు, మార్గం నగేష్, కడగంచి తిరుమలేష్, దయ్యాల సురేష్, పంతంగి రవిచారి, శాగ రాజేందర్, గార్దుల నరేష్, భాతరాజు వెంకటేష్, సప్పిడి మల్లారెడ్డి, బొడిగె నవీన్, కొత్త నవీన్, గుండె శివాజీ, బాతరాజు సాయి, బోడిగే శివ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ సమావేశం



**ప్రభాత సూర్య ప్రతినిధి (మర్రిగూడ)** తెలంగాణ గ్రామ కమిటీ సమావేశం రామావత్ రాజు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులకు సంవత్సరానికి రెండు జతలబట్టలు ఇవ్వాలని శానిటైజర్స్ బ్లౌజులు బూట్లు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా ఏడవ మహాసభ 20.08.2025 బుధవారం. కనగల్లు మండల కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా మర్రిగూడ మండలం నుండి పదిమంది డెలిగేషన్ ప్రతినిధులను పంపించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. జిల్లా మహాసభను జయప్రదం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్పోజ్ రామలింగాచారి యూనియన్ మండల నాయకులు ఊర్పక్క లింగయ్య జిల్లా అమృత ఏరుకొండ రాఘవేంద్ర ఒంపు ముత్తమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం ఎందుకీ హైరానా?

రైతుల అవగాహన రాహిత్యమా, ప్రభుత్వాల వైఫల్యమా - ప్రత్యమ్యాయం లేదా?




**అనంతపూర్, ఆగష్టు 17( ప్రభాత సూర్య):** భారతీయ వ్యవసాయ రంగాన్ని నేటికీ తీవ్రంగా వేధిస్తున్న సమస్య యూరియా కొరత. ప్రతి సారి సీజన్ వచ్చిందంటే చాలు రైతులు ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ సహకార కేంద్రాల ముందు కిలోమీటర్ల మేర క్యూలో నిలబడి, రాత్రంతా మెలకువలగా ఉండి యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి, ఇది ఇప్పటి సమస్య కాదు ప్రతి సారి పునరావృతం అయ్యే పరిస్థితి. ఇది కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు, దేశ ఆహార భద్రతకు, ఆర్థిక స్థితిగతులకు, పర్యావరణానికి పెనుముప్పుగా పరిగణించబడే సమస్యగా మారింది. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే భూమిలో జీవ కణాలను క్షీణింపజేసే, మట్టిని నిస్సారంగా మార్చి నీటిని కలుషితం చేసి, గాలిని విషపూరితం చేసే యూరియాకి ఎందుకంత డిమాండ్? ఇది రైతు అవగాహన లోపమా? లేక ప్రభుత్వాల విధాన వైఫల్యమా? యూరియాకు అంత డిమాండ్ ఎందుకు? భారతదేశంలో యూరియా వినియోగం ఏటా 350 లక్షల టన్నులకుపైగా ఉంది. అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. రైతుల దృష్టిలో యూరియా లేకుండా వ్యవసాయం సాగదనే అపోహ బలంగా పాతుకుపోయింది. దీనికి ముఖ్య కారణాలు. యూరియా సబ్సిడీ వల్ల చాలా చౌకగా లభించడం. సులభంగా దొరకడం. పంట పచ్చగా మెరిసేలా "తక్షణ ప్రభావం" చూపడం వంటివి రైతుకు యూరియా వైపు ఆసక్తి చూపేలా చేస్తున్నాయి, అయితే శాస్త్రీయంగా చూస్తే రైతు వేసిన యూరియాలో కేవలం 35–40మాత్రమే మొక్కలు గ్రహిస్తాయి. మిగతాది గాలిలో ఆవిరైపోయి గాలికాలుష్యానికి కారణమవుతుంది, లేదా భూగర్భ జలాల్లో కలసి నీటిని కలుషితం చేస్తుంది. దీని ఫలితంగా భూమి సారం తగ్గిపోవడం, పంట నాణ్యత క్షీణించడం, గ్రీన్‌హౌస్ గ్యాస్‌ల ఉద్గారం పెరగడం వంటివి జరుగుతాయి. భూగర్భ జలాల్లో నైట్రేట్ పెరగడం వలన పిల్లల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి ఆరోగ్య సమస్యలు రావడం కూడా జరుగుతుంది . రైతుల అవగాహన రాహిత్యం రైతులలో ఒక తప్పుడు అపోహ బలంగా పాతుకుపోయింది ఎక్కువ యూరియా వాడితే ఎక్కువ దిగుబడి వస్తుందని కానీ వాస్తవం ఏమిటంటే..యూరియా అధిక మోతాదు వాడటం వల్ల మొక్కలు బలహీనంగా మారుతాయి, చీడపీడల బెడద పెరుగుతుంది, మార్కెట్‌లో పంట నాణ్యత తగ్గుతుంది. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన లేక రైతులు యూరియాపైనే ఆధారపడుతున్నారు. ఇది దీర్ఘకాలంలో రైతుకూ, పుడమికీ హానిని కలుగ చేస్తుంది. ప్రభుత్వాల వైఫల్యం యూరియా సమస్యలో రైతు తప్పు ఒక్కటే కాదు. ప్రభుత్వాల తప్పిదాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. సబ్సిడీ అసమతౌల్యం: యూరియాకు భారీ సబ్సిడీ ఇచ్చి క డి ఏ పి, యం ఓ పి, మైక్రో న్యూట్రియంట్స్ వంటి సబ్సిడీ ఇవ్వకపోవడం అవగాహన లోపం: సంతులిత ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించడంలో విఫలం కావడం ప్లానింగ్ లోపం: ప్రతి సీజన్‌లో యూరియా కొరత ఉంటుందని ముందుగానే తెలిసినా సరైన చర్యలు తీసుకోలేకపోవడం. రాజకీయ ప్రయోజనం: యూరియా సబ్సిడీని ఓట్ల కోసం వాడుకోవడం, దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రణాళిక చేయకపోవడం ప్రతి ఏడాది ప్రభుత్వం యూరియా సబ్సిడీ కోసం 1.5 2 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఈ డబ్బు రైతు శిక్షణ, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహానికి వెచ్చిస్తే దేశం సుస్థిర వ్యవసాయ దిశగా ముందడుగు వేస్తుంది. యూరియాకు ప్రత్యామ్నాయాలు నానో యూరియా ఒక్క లీటర్ నానో యూరియా నలభై ఐదు కేజీల యూరియా బస్తాకు సమానం. దీని ద్వారా రవాణా, నిల్వ సమస్యలు తగ్గుతాయి. ఖర్చు తక్కువ, ఫలితం మెరుగ్గా ఉంటుంది. జీవ ఎరువులు అజటోబాక్టర్, ఫాస్ఫరస్ సొల్యూబుల్ బ్యాక్టీరియా, మైకోరైజా, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివి వాడటం వలన నేల సారం పెరిగి, పంట నాణ్యత మెరుగవుతుంది. సేంద్రియ ఎరువులు గోమూత్రం, గో ఆధారిత ఎరువులు, వర్మీ కంపోస్ట్, బయో మాన్యూర్స్. నేలలో సేంద్రియ పదార్థం పెంచి దీర్ఘకాలిక సారాన్ని నిలబెడతాయి. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ రసాయన, జీవ, సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వాడితేనే సుస్థిర వ్యవసాయం సాధ్యం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాలా మంది రైతులు నానో యూరియా, జీవ ఎరువులు వాడి మెరుగైన ఫలితాలు పొందుతున్నారు. భవిష్యత్ తరాల కోసం బాధ్యతగా ఉండడం అవసరం ప్రతి సీజన్ లో యూరియా కోసం క్యూల్లో నిలబడటం రైతు సమస్యకు పరిష్కారం కాదు. రైతు దృష్టిలో ఎక్కువ యూరియా ఎక్కువ దిగుబడి అనే అపోహను పోగొట్టాలి. ప్రభుత్వాలు యూరియా సబ్సిడీని క్రమంగా తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలి. యూరియా సమస్య రైతు సమస్య మాత్రమే కాదు, భూమి, పంట, పర్యావరణం, భవిష్యత్ తరాల ఆరోగ్య సమస్య కూడా. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించాలంటే రైతులు ప్రభుత్వం, వినియోగదారులందరూ కలిసి జీవ, సేంద్రియ వ్యవసాయ దిశగా అడుగులు వేయాలి. ఇది కేవలం అవసరం మాత్రమే కాదు భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవితానికి అందరి బాధ్యత. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**ప్రభాత సూర్య ప్రతినిధి (మర్రిగూడ)** మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామంలో యాదవ కులస్తులందరూ తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు భక్తిశ్రద్ధలతో డప్పు చప్పులతో ఆటపాటలతో గ్రామ పెద్దలతో ఘనంగా ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామస్తులకు యాదవ కులస్తులకు గ్రామాన్ని చల్లగా పంటలు బాగా పండాలని వర్షాలు సమృద్ధిగా కురువాలని ప్రత్యేక పూజలు నైవేద్యం, అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు దగ్గుల హనుమంతు యాదవ్, జాల జంగయ్య యాదవ్, ముంత యాదయ్య యాదవ్, ముంత నరసింహ యాదవ్, యాదవ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జాల రవి యాదవ్, అకౌంటెంట్ ధనంజయ యాదవ్, కార్యదర్శి సైదులు యాదవ్, కోశాధికారి యోగేంధర్, స్వామి, లింగస్వామి, జాల విగ్నేష్, గణేష్, గ్రామ పెద్దలు ప్రజలు, పాల్గొన్నారు

# బోనాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి

-మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్
పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్. ఆగస్టు17. ప్రభాత సూర్య :** బోనాలు తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబిస్తాయని, సాంప్రదాయ విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో బోనాల మహోత్సవంలో పబ్బు రాజు గౌడ్ పాల్గొని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. దేశ విదేశాలలో సైతం బోనాల జాతర జరుపుకుంటున్నారంటే అందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాంప్రదాయాలే దానికి నిదర్శనం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల జాతర తెలంగాణలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో సకలజనులు, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారు చూడాలని అన్నారు. ఆ అమ్మవారి ఆశీర్వాదంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని, వారికి అమ్మవారి కృపతో మంత్రి పదవి రావాలని అమ్మవారిని కోరారు . ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప




శ్యాంసుందర్ ముదిరాజ్, పబ్బు రాజు గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అంగరంగ వైభవంగా ఊర ముత్యాలమ్మ బోనోత్సవాలు

**చౌటుప్పల్.ఆగస్టు 17. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ బోనోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ సందగళ్ల సతీష్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోతురాజుల వీరంగం.. శివసత్తుల పూనకాలు.. పులి రాజుల సందడి.. మహిళల బోనం సమర్పణలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మకుతాయమానంగా పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాల మధ్య, పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని , ప్రజల సుఖ సంతోషాలతో... ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. యువకులు పోతురాజు వేషధారణలతో,నృ త్యాలతో తమ భక్తిని చాటుకున్నారు.



అమ్మవారి బోనం ఉత్సవాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ సంధగల్ల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, దండ



అరుణ్ కుమార్, యాదవ్ సంఘ చైర్మన్ ఆవుల యేసు, చిలువేరు శ్రీశైలం, తొర్పునూరి రవి, సంధగల్ల కిరణ్, చింతకింది శ్రీనివాస్, తదితర సర్పంచులు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ హఠాన్మరణం

**చౌటుప్పల్.ఆగస్టు 17. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఎంతోకాలంగా హస్తవాసి కలిగిన వైద్య నిపుణుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శికిలమెట్ల రాంప్రసాద్ శనివారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. డాక్టర్ రాంప్రసాద్ ప్రభుత్వ వైద్య నిపుణులుగా పలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య నిపుణులుగా, రామన్నపేట, చౌటుప్పల్, ప్రభుత్వ ఆసుపత్రిలలో ఆసుపత్రి సూపరిండెంట్ గా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. స్థానికంగా ప్రైవేట్ క్లినిక్ నడుపుతూ అతి తక్కువ ఫీజుతో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ రోగులపట్ల ఆరాధ్య దైవంగా మారి ప్రజల మన్ననలను చొరగొన్నారు. స్థానికంగా హస్తవాసి కలిగిన వైద్యనిపుణులుగా ఆయనకు మంచి పేరు ఉండటంతో... ఆయన మరణ వార్త తెలుసుకున్న స్థానికులు, ఆయన సొంత గ్రామ ప్రజలు, బంధుమిత్రులు విషాదఛాయలో మునిగిపోయారు. డాక్టర్ రాంప్రసాద్ మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు లతో పాటు మండల



వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు, న్యాయవాదులు, పాత్రికేయులు, వైద్యులు, వ్యాపారస్తులు, వారి స్వగ్రామ ప్రజలు, స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు ఆయన భౌతికఖాయని సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని తెలిపారు. వారు ఇక లేరన్న మరణ వార్త తెలుసుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. వేలకొద్దీ ప్రజలు తరలివచ్చి ఆయనకు



అంతిమ కన్నీటివీడుకోలు పలికారు. ఆదివారం వారి స్వగ్రామం పీపల్ పహాడ్ గ్రామంలో డాక్టర్ రాంప్రసాద్ భౌతిక ఖాయానికి అంతిమ సంస్కారాలను కుటుంబ సభ్యులు నిర్వహించారు.

# అంతంపేటలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిపై ఆరోపణలు

ప్రభుత్వ వస్తువును స్వంత అవసరాలకు
వాడుకున్నారని గ్రామ ప్రజల ఆవేదన

**గట్టుప్పల్ ప్రభాత సూర్య 17** గ్రామపంచాయతీ పరిధిలోని డ్రమ్ము తీసుకపోయిన వ్యక్తి నుండి మళ్ళీ సింటేక్స్ ట్యాంక్ ను తిరిగి తీసుకొచ్చిన గ్రామపంచాయితీసిబ్బంది? నర్సరీలో అడ్డదిడ్డంగా పడేసిన న సింటేక్స్ ట్యాంక్? గ్రామపంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లే బాధ్యత వహించాలని గ్రామస్తుల డిమాండ్ సంబంధిత అధికారులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి?,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్ష పదవి నుంచి ఐలయ్యను తొలగించాలని గ్రామస్తుల డిమాండ్ గట్టుప్పల్ మండలం, అంతంపేట గ్రామం: గ్రామ అవసరాలకు వాడుకున్నారని అంతంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి ఐలయ్యపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి గ్రామస్థుల వివరాల ప్రకారం, ఉపాధి హామీ పనులలో భాగంగా నర్సరీకి రెండు పెద్ద సింటేక్స్



ట్యాంక్స్(ప్రతి ఒక్కటి 5000 లీటర్ల సామర్థ్యం) అందించబడ్డాయి. నర్సరీకి ఒకటే డ్రమ్ము అవసరం ఉండడంతో, మిగతా డ్రమ్మును రైతు వేదిక వద్ద ఉంచారు. అయితే, ఆ ట్యాంక్ ను గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య తన షెడ్ నిర్మాణ పనుల కోసం వ్యక్తిగత ఉపయోగానికి తీసుకెళ్లినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన స్వాతంత్ర్య దినోత్సవం రోజున గ్రామ ప్రజల దృష్టికి వచ్చిన తరువాత, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రశ్నించగా



“మాకు తెలియదు” అని సమాధానం ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇక ఈ విషయంపై ప్రశ్నించిన యువకులపై గ్రామ శాఖ అధ్యక్షుడు దౌర్జన్యానికి దిగాడని, “మాది అధికార పార్టీ మీకు అంతు చూస్తా” అని బెదిరించాడని యువకులు ఆరోపించారు. గ్రామ ప్రజలు ఈ ఘటనపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి గారు దృష్టి సారించి, సంబంధిత చర్యలు తీసుకోవాలని, గ్రామ శాఖ అధ్యక్ష పదవి నుంచి ఐలయ్యను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

సిపిఎం జిల్లా నాయకుడు బండ శ్రీశైలం

**గట్టుప్పల్ ప్రభాతసూర్య 17** భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ దేశంలో మతోన్మాదాన్ని పెంచుతున్న బీజేపీ ఆర్ఎస్ఎస్ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు, కమ్యూనిస్టు కార్యకర్తలు ఐక్యంగా పోరాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకుడు చాపల మారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ, సోషలిజం సెక్యులరిజం ఆధారంగా ఏర్పడిన రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని రుద్దే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతంపేట, నామాపురం, శివన్నగూడెం రహదారులు అధ్వానంగా ఉన్నప్పటికీ, బీటీ రోడ్ల వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అయితే నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు జరిగినట్లు ఆరోపించారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం



వాడుకుంటూ ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. “ఒకే దేశం ఒకే ఎన్నిక, ఒకే మతం, ఒకే భాష” పేరుతో ఆర్ఎస్ఎస్ తమ సిద్ధాంతాన్ని రుద్దాలని చూస్తోందని అన్నారు. సమాజంలో లౌకికవాదం కాపాడే బాధ్యత అందరిపైనా ఉందని, అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిన శ్రీనివాస్, నాయకులు కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, ఖమ్మం రాములమ్మ, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## దైవదర్శనానికి పోయి వస్తానని తిరిగి రాలేదు



**పెబ్బేరు ఆగస్టు16 ప్రభాత సూర్య** వ్యక్తి అదృశ్యమైన ఘటన పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది.వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన ప్యారసాని సత్యనారాయణ అనే వ్యక్తి తమిళనాడులోని అరుణాచలం (తిరువన్నామలై) వెళ్తున్నానని చెప్పి ఇప్పటివరకు ఇంటికి తిరిగిరాలేదు. ఈ విషయమై వారి కుటుంబ సభ్యులు పెబ్బేరు పోలిస్ స్టేషన్ లో ఈ నెల 12న ఫిర్యాదు చేశారు. పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు పట్టణానికి చెందిన పి.సత్యనారాయణ ఈనెల ఆగస్టు3వ తేదీన తిరువన్నామలై వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి గద్వాల్లో ట్రైన్ ఎక్కి వెళ్లాడు.5వ తేదీ వరకు ఇంట్లో వాళ్లతో ఫోన్లో టచ్ లో ఉన్నాడు.ఆ తరవాత అందుబాటులోకి రాలేదు. అతడు రెగ్యులర్ గా తీర్థయాత్రలకు వెళ్తూ వస్తూ ఉంటాడు. ఈ క్రమంలోనే తిరిగివస్తాడు కదా అని కుటుంబ సభ్యులు అనుకున్నారు. కాని రాకపోవడంతో ఈ నెల 12న అతడి తల్లి సుశీలమ్మ పెబ్బేరు పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా ఆచూకీ లభించడంలేదు. ఎవరికైనా ఇతడు కనిపిస్తే ఫోన్ నంబర్లు : 96718862305, 9381944500, 8712670624లను సంప్రదించాలని కోరారు.

## తెలంగాణ సాంప్రదాయ పండుగ బోనాలు...

బోనాల ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను,భక్తిని పెంపొందిస్తాయి...
చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్



**చౌటుప్పల్.ఆగస్టు 17. ప్రభాత సూర్య :** బోనాల ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను, భక్తి భావాలను పెంపొందిస్తాయని చౌటుప్పల్ మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బోనాల మహోత్సవం సందర్భంగా. తంగడపల్లి రోడ్డులో గల శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లికి బత్తుల విప్లవ్ గౌడ్ - వాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ బోనాల ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం దేవస్థాన కమిటీ అంగరంగ వైభవంగా కొనసాగించడం అభినందనీయమని అన్నారు.ముత్యాలమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాలా తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చి బోనాల ఉత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్న దేవస్థానం అధ్యక్షులు సంద గళ్ళ సతీష్ గౌడ్, దేవస్థాన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## డాక్టర్ రాంప్రసాద్ మరణం తీరని లోటు...



**చౌటుప్పల్.ఆగస్టు 17. ప్రభాత సూర్య :** ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రాంప్రసాద్ ఆకస్మిక మృతి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే కూసుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో శనివారం రాత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. డాక్టర్ రాంప్రసాద్ భౌతిక కాయన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయన భౌతిక కాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పెద్దింటి బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో అడ్మిషన్ ఈనెల 30 చివరి గడువు




**నల్గొండ ఆగస్టు 17 ప్రభాత సూర్య** నల్లగొండ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో అతి తక్కువ పీజులతో అడ్మిషన్లు పొందెందుకు ఈనెల 30 వ తేదీ చివరి గడువు ఉందని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్ తెలిపారు. నల్లగొండ లోని యూనివర్సిటీ రీజినల్ సెంటర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ అతి తక్కువ పీజుతో దేశంలో ఏ యూనివర్సిటీ అందించిని ఉన్నత విద్యను కేవలం బిఆర్ఓయు లో బిఎ, బికాం, బిఎస్ సి, ఎంఎ, ఎంకాం, ఎం ఎస్ సి, డిప్లొమా కోర్సులలో చదువుకునేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం యూనివర్సిటీ వి సి డాక్టర్ గంట చక్రపాణి తీసుకున్న నిర్ణయంతో సమత’ ఫ్రీషిప్ల నిపుణ ఫెలోషిప్ల ఇవ్వబోతున్నామన్నారు. సమత ఫ్లీషిప్ ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్ జెండర్ ప్రజలు, శారీరక వికలాంగులు దివ్యాంగులకు ఉచిత విద్యను అందించబోతున్నాంఅని తెలిపారు. తెలంగాణలో ట్రాన్స్ జెండర్ తోపాటు దివ్యాంగులు, గోండు కోయ, చెంచు ఆదివాసులు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అదేవిదంగా వివిధ కారణాల చేత తమ విద్యను మధ్యలో వదిలేసిన వారు, ముఖ్యంగా గృహిణిలు, ఉద్యోగస్తులు అదేవిదంగా ఉన్నత విద్యను అభ్యసించలనే ఆసక్తి ఉన్నవారు ఎవరైనా యూనివర్సిటీ అందిస్తున్నటువంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.ఇంటెర్మీడియేట్ లేదా రెండు సంవత్సరాలు ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10o2 కోర్సు చదివిన వాళ్ళు పాలిటెక్నిక్ కోర్సు ఉత్తీర్ణుల్కైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. బిఎ. బికాం. బిఎస్ సి ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడోవ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. చూడాలన్నారు.ఈ సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, ఎన్ జి కాలేజీ అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి, తదితరులు పాల్గొన్నారు

# కాకతీయుల రహస్య సొరంగాలున్న నేల ఇదే..



రాణీ రుద్రమ సైన్యం యుద్ధ తంత్రాలకు వేదిక... కాకతీయుల కోట వరకు రహస్య సొరంగాలున్న నేల... ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలకు నెలవైన ప్రాంతం... వరంగల్ నగరానికి కూతవేటు దూరంలో... గీసుకొండ మండలం మొగిలిచర్లలో కాకతీయుల కాలంలో నిర్మిం చిన 'ఏకవీర' ఆలయం ఉంది.

మహారాష్ట్రలోని మహూర్‌లో ఉన్న 'ఏకవీర దేవికా' ఆలయానికీ, దీనికి పోలిక ఉంది. అక్కడ రేణుకా మాతకు... ఇక్కడ రేణుకా ఎల్లమ్మకు ఇప్పటికీ పూజలు జరుగుతున్నాయి.

కాకతీయుల 'ఏకవీర'గా చెప్పుకునే ఆలయ విశేషాలివి...

కాసే సర్వప్ప రచించిన 'సిద్ధేశ్వర చరిత్ర'లో కాకతీయ రుద్రదేవుడు (క్రీ.శ.1042 నుంచి 1130) మహాశక్తికి గుడి కట్టించినట్లు ఉంది. వరంగల్ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో మొగిలిచర్ల గ్రామంలో ఈ 'ఏకవీర' దేవాలయం ఉంది.

వినుకొండ వల్లభరాయుడు రచించిన క్రీడాభిరామం వంటి పురాతన గ్రంథాల్లో కూడా ఈ దేవాలయంపై ప్రత్యేక ప్రస్తావనలు ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. గర్భ గుడి అంతరాలు చిన్న గదులుగా 28 స్తంభాలతో విశాలమైన అర్ధమంటపంతో కూడిన దేవాలయం ఇది. ఎనిమిది పెద్ద స్తంభాలు ఉండగా, మధ్యలో నాలుగు, గర్భ గుడి ముందు రెండు, దాని లోపల రెండు స్తంభాల చొప్పున ఏర్పాటు చేశారు. మరో 20 చిన్న స్తంభాలు ఆలయానికి తూర్పు వైపున ఉన్నాయి. మొత్తంగా ఈ ఆలయం శిలా ఫలకంపై నిర్మించినట్లుగా చరిత్రకారులు చెబుతున్నారు. అలాగే దేవాలయానికి ముందు 20 అడుగుల దూరంలో ఉన్న ఇసుక రాతి గుండ్లను తొలిచి చేసిన గుహలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. రెండింటిలోనూ పానవట్టాలు, లింగ ప్రతిష్ట కొరకు తొలిచిన గుంటలు ఉన్నాయంటున్నారు. ఒకదానిలో రాతి అరుగునే పానపట్టంగా మార్చి శివలింగ ప్రతిష్ట చేసినట్టుగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆ రెండు రాతి గుహల నడుమ మరొక గుండుకు తొలచిన అర్ధశిల్పా మంటపాలు దీర్ఘ చతుర ప్రాకారాలుగా ఉన్నాయి. తొలుత జైనులైన కాకతీయ పాలకులు శైవులుగా మారడంతో ఎన్నో జైన దేవాలయాలు శైవాలయాలుగా మారాయి. 'మొగిలిచర్ల కూడా ఒకప్పటి జైన స్థానమేనని చెప్పడానికి అనేక చారిత్రక ఆధారాలున్నాయ'ని చరిత్రకారుడు అరవింద్ ఆర్య పేర్కొన్నారు.

**రుద్రమదేవి యుద్ధతంత్రాలు ఇక్కడే...**

రాణి రుద్రమదేవికి పట్టాభిషేకం పూర్తయిన తరువాత ఐదు రాత్రులు నిద్రపోకుండా... పంచ రాత్ర వ్రతం ఈ 'ఏకవీర' ఆలయంలోనే చేసినట్లుగా చారిత్రక కథలున్నాయి. రుద్రమ దేవి కాలంలో ఏకవీర ఆలయంలో నిత్యం పూజలు, హోమాలు జరిగేవి. ఇక్కడే కాకతీయ సైన్యానికి యుద్ధతంత్రాలపై శిక్షణ ఇచ్చేవారట. హరిహరదేవుడు, మురారి దేవుడు తిరుగుబాటుకు ప్రయత్నిస్తున్నారని తెలిసిన రుద్రమదేవి... వారిని మొగిలిచర్ల వద్దనే నిలువరించి, ఓడించి, బంధించింది. రుద్రమ ఏకవీరాదేవి గుడికి వెళ్తున్నపుడు దేవగిరి రాజు మహదేవుడు అడ్డగించి యుద్ధానికి దిగాడు. వారిని రుద్రమదేవి తరిమికొట్టింది ఇక్కడి నుంచే అని చరిత్రకారులు పేర్కొంటున్నారు. మరోవైపు ఈ ఆలయం నుంచి వరంగల్ కోట వరకు రహస్య సొరంగం ఉందనిఅంటున్నారు. ఈ ప్రాంతం సైనికులకు శిక్షణ కేంద్రంగా ఉండటంతో... కాకతీయ పాలకులు ఈ రహస్య సొరంగం నుంచే ఇక్కడికి తరుచూ వచ్చేవారని చెబుతున్నారు.

**రెండింటికీ పోలిక...**

విషాదం ఏమిటంటే... ఈ ఆలయంలో ఏకవీర దేవి విగ్రహం అపహరణకు గురైంది. ప్రస్తుతం ఆలయంలో అనేక విగ్రహాలతో పాటు రేణుకా ఎల్లమ్మ విగ్రహం ఉంది. కుండలాలు, కంఠాభరణాలు, దండకడియాలతో వీరాసనంలో కూర్చోని ఉన్న ఎల్లమ్మ శిల్పం ఉంది. నడుముకు కిందిభాగాన వస్త్రం చెక్కి ఉంది. కుడిముంజేత ఖడ్గం, వెనుక కుడిచేత ఢమరుకం, ఎడమ చేతిలో పానపాత్ర, వెనుక ఎడమ చేత త్రిశూలం చెక్కి ఉన్నాయి. అయితే ఇదే తరహాలో అష్టాదశ శక్తిపీఠాల్లో ఎనిమిదో పీఠంగా మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా మహూర్‌లోని ఏకవీరదేవికా ఆలయం ఉంది. ఇక్కడ ఆలయం చాలా చిన్నదిగా ఉండటంతో... పక్కనే ఉన్న రేణుకా మాతనే శక్తిపీఠంగా కొలుస్తారు. మొగిలిచర్ల ఏకవీర ఆలయంలో రేణుకా ఎల్లమ్మ... మహూర్‌లోని ఏకవీర ఆలయంలో రేణుకా మాతలను కొలవటం యాదృచ్ఛికమే అయినప్పటికీ... అక్కడి శక్తిపీఠంతో ఈ ఆలయానికి పోలికలు ఉండటంపై చరిత్ర కారులు పరిశోధనలు చేస్తున్నారు. అయితే ఈ చారిత్రాత్మక ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయంలో గుప్త నిధుల కోసం జరిగిన తవ్వకాల్లో అనేక విగ్రహాలు, ఆలయ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఈ ఆలయం పునరుద్ధరణతో పాటు ఏకవీర దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... చరిత్రకు నగిషీలు చెక్కినట్టే.

# పాత భవనాల్లోనే పాలన..

## జడ్పీ కార్యాలయానికి పక్కాభవనం లేక అవస్థలు

కొత్త మండలాల్లోనూ ప్రభుత్వ ఆఫీసుల పరిస్థితి ఇదే..

సిబ్బందికి గదులు సరిపోక ఇబ్బందులు

సొంత భవనాల ఊసేఎత్తని కాంగ్రెస్ ప్రభుత్వం

నిధుల్లేక కుంటుపడుతున్న భద్రాద్రి జిల్లా అభివృద్ధి

భద్రాద్రి కొత్తగూడెం




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినదగ్గర నుంచీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కుంటుపడింది. రెండు సంవత్సరాలుకావొస్తున్నా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. కొత్తగా ఏర్పడిన భద్రాద్రి జిల్లాలో జిల్లా పరిషత్ కార్యాలయానికి సొంతంగా పక్కాభవనం లేకపోవడంతో అటు సిబ్బంది, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాదు.. కొత్తగా ఏర్పాటైన ఆరు మండలాల్లోనూ ప్రభుత్వ ఆఫీసులకు కొత్త భవనాల్లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలతోపాటు కొత్త మండలాలను సైతం ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేసింది. అన్ని జిల్లా కార్యాలయాలను ఒక్కచోట చేర్చి ఐడీఓసీ(సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం) భవనాన్ని అద్భుతంగా నిర్మించింది. జడ్పీ కార్యాలయానికి సైతం స్థలాన్ని కేటాయించింది. కానీ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మించాలన్న ఆలోచన చేయడం లేదుకదా.. కనీసం ఆ ఊసేఎత్తడం లేదు. దీంతో పాత భవనాల్లోనే అధికారులు ఇబ్బంది పడుతూ పాలన నెట్టుకొస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 2019లో జిల్లా పరిషత్ ఏర్పాటైంది. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం జడ్పీ కార్యాలయం కోసం కొత్త భవనానికి ప్రభుత్వ స్థలాన్ని కూడా కేటాయించింది. పాలన కొనసాగడానికి అప్పటి కొత్తగూడెం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఆఫీస్‌ను కొనసాగించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా జడ్పీ కార్యాలయానికి పక్కా భవనం నిర్మించేందుకు ఆలోచన చేయడం లేదు. స్థలం ఉన్నా నిధులు కేటాయించకపోవడంతో అప్పటి నుంచీ పాత భవనంలోనే ఆఫీస్ కొనసాగుతున్నది. స్థాయీసంఘాల సమావేశాలు, జడ్పీ జనరల్ బాడీ సమావేశాలకు సరిపడా స్థలం లేక ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 30మంది సిబ్బందితో నడుస్తున్న జిల్లా పరిషత్ ఆఫీస్‌లో కనీసం రికార్డులు దాచిపెట్టడానికి కూడా స్థలం లేకుండాపోయింది. ఒకవైపు పెద్దచెట్లు, కూలిపోయే విధంగా రేకులషెడ్లు అక్కడ దర్శనమిస్తున్నాయి.

**కొత్త మండలాల పరిస్థితీ అంతే..**

జిల్లాలో ఏర్పాటైన ఆరు కొత్త మండలాల్లో సైతం ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ప్రజలు, అధికారులు ఇబ్బంది పడుతున్నారు. ఆళ్లపల్లి, కరకగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసులకు సొంత భవనాలు లేవు. లక్ష్మీదేవిపల్లి మండలం అయితే అక్కడే స్కూలు.. అందులోనే ఎంపీడీవో కార్యాలయం.. పిల్లలు కూడా ఒక్కోసారి ఆఫీసులోకి వెళ్లిపోతున్నారు. బయట నుంచి ఎవరన్నా వచ్చినా చదువుకునే పిల్లలకు ఇబ్బందిగా ఉంటోంది. చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని తాగునీటి సరఫరా కార్యాలయంలోని రెండు గదుల్లో నిర్వహిస్తున్నారు. అక్కడ ప్రజాప్రతినిధులు నానా ఇబ్బందులు పడ్డారు.

**కొత్త భవనాలు సమకూరేనా?**

పాత పాలకమండలి పదవీకాలం అయిపోయి ఏడాది దాటింది.. అయినా ఇప్పటివరకు ఎన్నికలు కూడా నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక కొత్త భవనాలు నిర్మిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కొత్త పాలకమండలి వచ్చినా పాత భవనాల్లో ఉండాల్సిందేనా అని మాజీ ప్రజాప్రతినిధులు ఆక్షేపిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం కొత్త జిల్లా, కొత్త మండలాలు ఏర్పాటు చేసి కలెక్టరేట్ కొత్త భవనం అందుబాటులోకి తీసుకొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం చిన్న కార్యాలయాలకు నిధులు మంజూరు చేయలేకపోతున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త మండలాల్లో ఎంపీడీవో, తహసీల్దార్ల కార్యాలయాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

## నాగులవంచ రైల్వేస్టేషన్ పునఃప్రారంభం



మధిర : ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని ఖమ్మం-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో చరిత్ర కలిగిన నాగులవంచ రైల్వేస్టేషన్‌ను ఇటీవల మూసివేశారు. రైల్వేస్టేషన్ మూసివేత వలన ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఈ ప్రాంత ప్రజలు రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుకెళ్లారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు శనివారం రైల్వే ఉన్నత అధికారులు రైల్వే స్టేషన్ ఎత్తివేతను నిలిపివేస్తూ జీవో జారీచేశారు. వారి ఆదేశాల మేరకు ఖమ్మం రైల్వే కమర్షియల్ డిపార్టుమెంట్ అధికారి శ్రీనివాసులు ఆదివారం రైల్వేస్టేషన్‌ను పునఃప్రారంభిచారు. ప్రయాణికుల కోసం టికెట్ బుకింగ్ ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ క్లర్క్‌గా శేష్ కుమారిని నియమించారు. విజయవాడ-భద్రాచలం రోడ్డు, డోర్నకల్-విజయవాడ వెళ్లు ప్రయాణికులకు టికెట్‌లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల శ్రీనివాస్, పరిటాల యలమంద, కోపూరి నవీన్, ఆలస్యం బసవయ్య, బొర్రా ప్రసాద్, కొల్లి బాబు, అంబటి శాంతయ్య, వేణు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్పెషల్ బాదుడు!




ఎల్లారెడ్డి : ఒకవైపు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరోవైపు ప్రత్యేక రోజుల్లో అడ్డగోలుగా టికెట్ల ధరలు పెంచి అందినకాడికి దోచుకుంటున్నది. ముఖ్యంగా పండుగ సందర్భంగా ఆర్టీసీలో పెరిగిన రద్దీని ముందే పసిగట్టిన అధికారులు.. స్పెషల్ పేరుతో ప్రత్యేక బాదుడుకు తెరలేపారు. పల్లెవెలుగు బస్సులను ప్రత్యేకంగా నడిపిస్తూ ప్రయాణికులను నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎల్లారెడ్డి బస్టాండ్ నుంచి బాలానగర్ వెళ్లడానికి భవానీపేట్ గ్రామానికి చెందిన నవీన్ పల్లె వెలుగు బస్సు ఎక్కాడు. రూ.270 టికెట్ ఇవ్వడంతో ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కండక్టర్‌ను ఇదెక్కడి వడ్డింపు అని అడిగినా లాభం లేకుండా పోయింది. సూపర్ లగ్జరీ బస్సుకు రూ.250 ఉండగా.. పల్లెవెలుగు స్పెషల్ బస్సుకు 270 రూపాయలు తీసుకోవడం చాలా ఎక్కువ అని సదరు ప్రయాణికుడు ఆవేదన వ్యక్తంచేశాడు. పండుగల సమయంలో ఆర్టీనరీ బస్సులను స్పెషల్ పేరుతో ప్రయాణికుల నుంచి ముక్కుపిండి డబ్బులను వసూలు చేస్తున్న ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**దేవరకద్ర :** లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక డిఎస్పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి తొమ్మిది గంటల వరకు డీఎస్పీ ఆధ్వర్యంలో గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. పురవీధుల గుండా మొత్తం పోలీసు బృందాలు విడివిడిగా తిరుగుతూ లైసెన్స్ లేని వాహనాలను ఆర్సి లేని వాహనాలను ఎలాంటి పత్రాలు కూడా లేని వాహనాలను పోలీసులు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ డిఎస్పి యువకులతో మాట్లాడుతూ యువకులు వాహనాలు నడిపేటప్పుడు కాస్త జాగ్రత్తగా నడపాలని ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా లైసెన్సులు ఏర్పాటు చేసుకోవాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిస్తే అలాంటి వారిపై చట్టం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒకరు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకపోతే ప్రాణానికి హానికరం అవుతుందని అందుకు తప్పనిసరిగా వాహనాలు నడిపేవారు హెల్మెంట్ ధరించాలని ఆయన కోరారు. గతంలో చాలా ప్రమాదాలు జరిగాయని అలా జరగకుండా ఉండేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే యువకులు ప్రజలు సైబర్ నెరగల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని వారికి ఎటువంటి పిన్ నెంబర్ గాని అకౌంట్ నెంబర్ గాని చెప్పరాదని ఆయన సూచించారు. ప్రతి ఒకరు కూడా సైబర్ నెరగల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కూడా పోలీసులకు సహకారాలు అందించాలని ఆయన ప్రజలకు యువకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రామకృష్ణ, శ్రీనివాసులు, ఎస్సై నాగన్న, వివిధ మండలాల్లో పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఎస్సైలు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది వారు ఫోర్సు తదితరులు పాల్గొన్నారు.



# ఆఫీస్కు సన్నీ లియోన్.. ఫొటోలో అసభ్యకరంగా..



బాలీవుడ్ నటి సన్నీలియోన్ గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ సొంతమైంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో మోడలింగ్ చేసిన ఆమె.. ఆ తర్వాత సినిమాలకు పరిమితమైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరుస ఆఫర్స్ దక్కించుకుంటున్న బ్యూటీ.. పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. తన అందచందాలతో మెప్పిస్తుంది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ లో నటించి పాపులర్ అయిన ముద్దుగుమ్మ.. తెలుగులో కూడా సందడి చేసింది. ఇప్పటికే పలు సాంగ్స్ లో కనిపించి ఆకట్టుకుంది. కరెంట్ తీగ, గరుడ వేగ వంటి పలు సినిమాలతో మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు త్రిముఖలో మరో ఐటెం సాంగ్ లో కనపడనుంది సన్నీలియోన్. సాహితీ దాసరి, ఆకృతి అగర్వాల్ తో కలిసి గిప్పా గిప్పా పాటలో కనువిందు చేయనుండడం పక్కా. మొత్తానికి ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ వాలిపోతూ సక్సెస్ అందుకుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా సన్నీ లియోన్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ.. తన అంద చందాలు ఆరబోస్తూ.. సందడి చేస్తుంటుంది. క్రేజీ ఔట్ ఫిట్స్ వేసుకుంటూ గ్లామర్ తో మైమరిపించడం సన్నీకి వెన్నతో పెట్టిన విద్య అనుకోవాలి. సన్నీ లియోన్ కు తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టి ఎలా ఆకర్షించాలో బాగా తెలుసని చెప్పాలి. ఆమె కేవలం గ్లిట్జ్, గ్లామర్ తోనే కాకుండా.. తన బబ్లీ నెస్, వినయపూర్వకమైన వ్యక్తిత్వంతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. అయితే తాజాగా వీడియో పోస్ట్ చేసింది. ఈరోజు ఆఫీసులోకి అడుగుపెట్టినప్పుడు చూసిన దాన్ని మీరు నమ్మలేరంటూ రాసుకొచ్చింది. ఆ వీడియోలో ఆమె ఆఫీస్ కు వెళ్తుండగా.. ఎడిటర్ ఓ ఫోటోను ఎడిట్ చేస్తుంటారు. పిక్ ను జూమ్ చేసి చూస్తుంటారు. ఆ సమయంలో వెనక నుంచి వీడియో తీసి పోస్ట్ చేసింది సన్నీ లియోన్. ఎవరూ దాన్ని నమ్మలేరని తెలిపింది. షాక్ అయినట్లు ఎక్స్ప్రెషన్ ఇచ్చింది. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెటిజన్లు, అభిమానులు తెగ రెస్పాండ్ అవుతున్నారు. రకరకాలుగా కామెంట్స్ పెడుతున్నారు.

# రష్మిక సోలో కాదు.. విజయ్ తోనే..

స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. చేతి నిండా సినిమాలు ఉన్నా.. క్షణం తీరిక లేకుండా షూటింగ్స్ లో పాల్గొంటున్నా.. చిన్న గ్యాప్ వచ్చినా వెకేషన్స్ కు వెళు ంటారు. ఎప్పటికప్పుడు ఆమె ఎయిర్ పోర్ట్ కు వచ్చిన/ వెళ్లిన విజువల్స్ వైరల్ అవుతుంటాయి. అదే సమయంలో రష్మిక ఎయిర్ పోర్ట్ లో కనిపించిన కాసేపటికే స్టార్ హీరో విజయ్ దేవరకొండ కనిపిస్తుంటారు. ఇద్దరూ కలిసి వెళ్తారో.. లేక అక్కడ వెళ్లాక కలుస్తారో తెలియదు. కానీ వెంట వెంటనే ఎయిర్ పోర్ట్ లో దర్శనమిస్తుంటారు. అయితే రీసెంట్ గా ఫారిన్ వెళ్లారు రష్మిక. ఆ తర్వాత విజయ్ మాత్రం కనిపించలేదు. - సగం సైకాలాజికల్ గా..మరో సగం చుట్టాలు చంపేస్తారు! ఎందుకోనని అంతా ఆలోచిస్తే.. ఆయన రీసెంట్ గా ఓ కేసు విచారణ నేపథ్యంలో ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. దీంతో రష్మిక సింగిల్ గానే వెళ్లారు. అయితే వెళ్లడం ఒక్కరే గానీ.. ఇప్పుడు విజయ్ ను కలిసినట్లు తెలుస్తోంది. ఎందుకంటే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తాజాగా అమెరికాలో దర్శనమిచ్చారు. అమెరికాలోని న్యూయార్క్ లో జరగనున్న ఇండియా డే పరేడ్ లో పాల్గొనున్నారు. కో- గ్రాండ్ మార్షల్స్ గా వ్యవహరించనున్నారు. ఆ విషయాన్ని ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్- ఎఫ్ఐఏ నిర్ధారించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు విజయ్.. రష్మికను కలవడానికి చాలా చిన్న గ్యాప్ మాత్రమే ఇచ్చారని చెప్పాలి. - ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగి పని చేశారా? అదే సమయంలో విజయ్, రష్మిక డేటింగ్ లో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. దానిపై వారు అఫీషియల్ గా అనౌన్స్ చేయనప్పటికీ.. అంతా ఫిక్స్ అయిపోయారు. ఎందుకంటే విజయ్, రష్మిక పరోక్షంగా వెల్లడిస్తూనే ఉన్నారు. తామిద్దరం రిలేషన్ లో ఉన్నామని ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే..



రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు విజయ్. స్పై జోనర్ లో అన్నదమ్ముల కథతో రూపొందించిన ఆ సినిమాతో మెప్పించారు. అదే సమయంలో రష్మిక ఇటీవల కుబేర మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు. ఇప్పుడు అనేక సినిమాల్లో నటిస్తున్నారు. వరుసగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# 'నాకు అస్సలు వద్దు!'..



ట్యాగ్ పూర్తిగా తీసేసిన స్టార్ హీరోయిన్ అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే సౌత్ లో ఇప్పటికే స్టార్ హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు, ఫ్యాన్స్ సొంతం చేసుకున్న ఆమె.. ఎప్పుడూ బిజీ బిజీగా ఉంటారు. అయితే రజినీకాంత్ ను కోలీవుడ్ సూపర్ స్టార్ అని అంతా పిలుస్తుండగా.. నయన్ ను లేడీ సూపర్ స్టార్ అని పిలుచుకునేవారు. కానీ కొన్ని నెలల క్రితం నయనతార ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తనకు ఆ ట్యాగ్ వద్దు అనుకుంటున్నట్లుగా నోట్ లో చెప్పుకొచ్చారు. తనను నయనతార మాత్రమే అనాలని చెప్పారు. - సగం సైకాలాజికల్ గా..మరో సగం చుట్టాలు చంపేస్తారు! అభిమానులు, మీడియా ప్రతినిధులు, సినీ ప్రియులు అంతా నయనతార అనే పిలవాలని కోరారు. దీంతో అప్పట్లో ఆమె నిర్ణయంతో వైరల్ గా మారారు. సోషల్ మీడియాలో అన్ని వర్గాల ఆడియన్స్ ప్రశంసలు అందుకున్నారు. అయితే ఇప్పుడు ఆ విషయం మళ్ళీ నెట్టింట వైరల్ గా మారింది. పేరు ముందు ట్యాగ్ పూర్తిగా తీసుకున్నారు నయన్. నయన్ అప్ కమింగ్ మూవీస్ లో డియర్ స్టూడెంట్స్ కూడా ఒకటి. మలయాళ కథానాయకుడు నివిన్ పౌలీ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. లవ్ యాక్షన్ డ్రామా చిత్రం తర్వాత నయన, నివిన్ ఇప్పుడు మరోసారి జతకడుతున్నారు. అప్పుడు మంచి హిట్ అందుకోగా.. ఇప్పుడు కామెడీ డ్రామా డియర్ స్టూడెంట్స్ పై కూడా సూపర్ బజ్ నెలకొంది. - ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగి పని చేశారా? రీసెంట్ గా మేకర్స్ ఆ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. అందులో టైటిల్ కార్డ్స్ లో నయన్ తార పేరుపై అందరూ ఫోకస్ చేశారు. చూడీదార్ డ్రెస్ లో ఉన్న హీరోయిన్ ను పరిచయం చేస్తూ.. నయనతార అనే వేశారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసిన నయనతార అందుకు తగ్గట్లే ఫాలో అయ్యారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. డిసెషన్ తీసుకోవడమే కాదని.. ఫాలో అవ్వడం చాలా ముఖ్యమని కొందరు చెబుతున్నారు. అందుకు ఎగ్జాంపుల్ గా నయనతార ట్యాగ్ తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దీనిబట్టి చూస్తే నయన్ అప్ కమింగ్ అన్ని చిత్రాల్లో ఆమె పేరు ముందు ఇకపై ఎలాంటి ట్యాగ్ ఉండదని డియర్ స్టూడెంట్స్ మూవీ టీజర్ తో అందరికీ క్లారిటీ వచ్చేసినట్లే.

# తలుపులు తెరవబడ్డాయ్' బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా?




అదే సమయంలో ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, గ్లింప్స్ వేరే లెవల్ లో ఉండి.. ఆడియన్స్ ను విపరీతంగా ఆకర్షించాయి. టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ మరోసారి శ్రీనివాస్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన రాక్షసుడు మూవీ రాగా, ఇప్పుడు మరోసారి కిష్కింధపురితో సందడి చేయనున్నారు. మిస్టీరియస్ హారర్ థ్రిల్లర్ గా రూపొందుతున్న కిష్కింధపురిని చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. మేకర్స్ సెప్టెంబర్ 12వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, గ్లింప్స్ వేరే లెవల్ లో ఉండి.. ఆడియన్స్ ను విపరీతంగా ఆకర్షించాయి. ఇప్పుడు తాజాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం టీజర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. హారర్ మ్యూజిక్ తో టీజర్ స్టార్ట్ అయింది. ఓ రూమ్ లో చిన్నపాప ఉండగా.. తలుపులు సౌండ్ చేస్తుంటాయి. ఆ తర్వాత చిన్నారి మిస్ అవుతుంది. అప్పుడే నమస్కారం.. ఈరోజు శుక్రవారం.. 9-8 -1989 ఆకాశవాణి తలుపులు తెరవబడ్డాయ్.. పునః ప్రసారాలు నేటితో మొదలవుతాయి అంటూ బ్యాక్ గ్రౌండ్ లో డైలాగ్ వస్తుంది. ఆ తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ సీరియల్ లుక్ లో కనిపిస్తారు. రహస్యాన్ని చేధించే వ్యక్తి రోల్ పోషిస్తున్నట్లు ఉన్నారు. అయితే టీజర్ లో పాత భవనం, భయానక స్థితిగతులు, మనిషి సజీవదహనవ్వడం, బస్సు కాలిపోవడం వంటి ఘటనలు చూపించారు మేకర్స్. తద్వారా సినిమా కోసం ఓ సరికొత్త ప్రపంచాన్ని డైరెక్టర్ సృష్టించినట్లు అర్థమవుతోంది చైతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విజువల్స్ కథాంశానికి కరెక్ట్ గా సరిపోయినట్లు అనిపిస్తోంది. సాహు గారపాటి నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. గ్రిప్పింగ్ హారర్ మిస్టరీగా రూపొందుతున్న సినిమా టీజర్ ఓవరాల్ గా గూస్ బంప్స్ తెప్పిస్తోందని చెప్పాలి. సినిమాపై అంచనాలు కూడా పెంచుతోంది. మరి మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# చీర కట్టులో వింక్బ్యూటీ అందం చూశారా?



మలయాళ సినిమా 'ఒరు అదార్ లవ్'తో ఒక్కసారిగా స్టార్డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్.మలయాళ సినిమా 'ఒరు అదార్ లవ్'తో ఒక్కసారిగా స్టార్డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు మోస్ట్ పాపులర్ కావడానికి ప్రధాన కారణం ఒరు అదార్ లవ్ లోని పాటలో ముద్దుగన్ పేల్చడం, కన్ను గీటడం అనే విషయం తెల్సిందే. ఓవర్ నైట్లో సోషల్ మీడియా సెన్సేషన్ అయిన ఈ వింక్ బ్యూటీ సినిమాల్లో వరుసగా నటించింది. మొదటి సినిమా ఒరు అదార్ లవ్ ఫ్లాప్ కాగా, ఆ తర్వాత సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. ఒకటి రెండు సినిమాలు కాస్త పర్వాలేదు అన్నట్లుగా నిలిచినా ఓవరాల్గా హీరోయిన్గా ప్రియా ప్రకాష్ వారియర్కి కచ్చితంగా తీవ్రంగా నిరాశను మిగిల్చాయి అనడంలో సందేహం లేదు. ఆమె నటిగా మరిన్ని సినిమాలు చేస్తుందా లేదా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. లైనప్ బాగానే ఉంది.. మరి ఆ సినిమా పరిస్థితేంటి? స్కిన్ షో ఫోటోలతో వైరల్ ఓవర్ నైట్ స్టార్డం దక్కడంతో సోషల్ మీడియాలో మిలియన్ల కొద్ది ఫాలోవర్స్ను దక్కించుకున్నారు. దాదాపుగా 77 లక్షల మందిని ఫాలోవర్స్గా కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా స్కిన్ షో ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ఈ అమ్మడు అప్పుడప్పుడు చీర కట్టు ఫోటోల వల్ల వార్తల్లో నిలుస్తూ ఉంటుంది అనే విషయం తెల్సిందే. తాజాగా ఈమె ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చీర కట్టు ఫోటోల్లో ఈ అమ్మడి అందంకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న ప్రియా ప్రకాష్ వారియర్కి అదృష్టం కలిసి రావడం లేదని, అందుకే ఆఫర్లు పెద్దగా రావడం లేదని కొందరు అంటున్నారు. - 'తలుపులు తెరవబడ్డాయ్'.. బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా? ప్రియా ప్రకాష్ వారియర్ చీర కట్టు ఫోటోలు చేసిన చిన్నా చితకా సినిమాలు పెద్దగా కలిసి రావడం లేదు. అందుకే ప్రియా ప్రకాష్ వారియర్ ప్రస్తుతం పెద్దగా సినిమాలు చేయడం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఈఅమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఇలాంటి అందమైన చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈసారి చీర కట్టులో కాస్త ఓల్డ్ గెటప్లో, ఏజ్ ఎక్కువ ఉన్న సాదారణ గృహిణి మాదిరిగా ప్రియా ప్రకాష్ ఫోటోలు ఉన్నాయి. అందమైన ప్రియా ప్రకాష్ వారియర్ ఇలా కూడా చాలా అందంగా ఉందని కొందరు అంటున్నారు. నడుము అందం చూపిస్తూ ప్రియా ప్రకాష్ వారియర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# హజీవనం, డేటింగ్ యాప్స్ పై కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు



బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. పెళ్లయిన పురుషులతో సంబంధాల విషయంలో సమాజం ఎప్పుడూ మహిళలనే దోషిగా చూస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన వ్యక్తిగత జీవితంపై వచ్చే విమర్శలతో పాటు, నేటితరం డేటింగ్ పోకడలపై కూడా ఘాటుగా స్పందించారు.కెరీర్లో రాణించాలనే తపన ఉన్న యువతులను పెళ్లయి, పిల్లలున్న పురుషులు తమవైపు ఆకర్షించుకోవాలని ప్రయత్నించినప్పుడు.. సమాజం మొత్తం ఆ అమ్మాయినే వేలెత్తి చూపుతుందని కంగనా అన్నారు. ఇలాంటి సందర్భాల్లో పురుషుడి తప్పును ఎవరూ చూడరని, కేవలం మహిళనే నిందిస్తారని ఆమె అభిప్రాయపడ్డారు. "ఎదిగే వయసులో ఉన్న అమ్మాయిలతో పెళ్లయిన వ్యక్తి సంబంధం పెట్టుకోవాలని చూస్తే, అది అతని తప్పు కాదా? కానీ నింద మాత్రం అమ్మాయి మీదే వేస్తారు" అని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా, ఆధునిక డేటింగ్ యాప్ల వాడకంపై కూడా ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాటిని "సమాజంలోని మురికి కాలువలు"గా అభివర్ణించారు. ఆత్మవిశ్వాసం కొరవడిన వారు, ఇతరుల గుర్తింపు కోసం ఆరాటపడే వారే ఇలాంటి యాప్లను ఆశ్రయిస్తారని ఆమె విమర్శించారు. యువత తమ జీవిత భాగస్వాములను చదువుకునే రోజుల్లో గానీ, పెద్దలు కుదిర్చిన వివాహాల ద్వారా గానీ ఎంచుకోవడం ఉత్తమమని ఆమె సూచించారు.లివ్-ఇన్ రిలేషన్షిప్లు మహిళలకు ఏమాత్రం సురక్షితం కావని కంగనా స్పష్టం చేశారు. ఇలాంటి సహజీవనంలో అమ్మాయి గర్భం దాల్చితే కుటుంబం నుంచి ఎలాంటి మద్దతు లభించదని, దీనివల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. మొత్తంగా ఆధునిక సంబంధాల కన్నా సంప్రదాయ పద్ధతులే శ్రేయస్కరమనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.